Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
26-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 75

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



Crime Mirror
QR Code

https://epaper.
crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
26-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 75

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## నేటినుంచి రైతుభరోసా

అసలుసిసలు రైతులకే పథకం

ఆశగా చూస్తున్న జిల్లా రైతాంగం



**నిజామాబాద్,(క్రైమ్ మిర్రర్):** :కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రకటించిన రైతుభరోసా పథకం సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నేటినుంచి పథకం మలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు భరోసాలో భాగంగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత మాట మార్చి ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది.

2లో



## నేటి నుంచే ఆ నాలుగు
# పథకాలకు శ్రీకారం

**గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక**

అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..అనర్హులకు చోటు దక్కొద్దు

పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష

గ్రామానికో అధికారి చొప్పున పథకాల అమలుకు ఆదేశాలు

హైదరాబాద్,జనవరి25(ఆర్ఎన్): గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్దిదారులకు

2లో

## వైద్య రంగానికి ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపు

దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారానికి ఎంపిక

నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్

మందకృష్ణ మాదిగ, మాడుగుల నాగఫణి శర్మకు పద్మశ్రీ

తెలంగాణ నుంచి ఇద్దరు, ఏపీ నుంచి ఐదుగురికి పద్మ పురస్కారాలు

2025కుగాను మొత్తం 139 మందికి పద్మ





డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి



బాలకృష్ణ



మందకృష్ణ



మాడుగుల



అప్పారావు



వాదిరాజు



లీలాకృష్ణ

2లో

# విధ్వంసం నుంచి అబివృద్ధి వైపు అడుగులు

**పునర్నిర్మాణం దిశగా ఎపి పరుగులు.. అన్ని రంగాల్లో మళ్లీ నిలబెట్టే ప్రయత్నం**

దావోస్‌లో ఎంవోయూలతోనే పెట్టుబడులు రావు

మనకున్న నెట్‌వర్క్ మేరకు కృషి చేయాల్సిందే

హైదరాబాద్‌లు అలాగే అభివృద్ధి చేశా

బిపిసిఎల్ రిఫైనరీ, జిందాల్ వంటి పరిశ్రమల రాక

విధ్వంసం చేసిన వారే ఇవాళ ఏదేదో మాట్లాడుతున్నారు

విజయసాయి రాజీనామా ఆ పార్టీ అంతర్గత వ్యవహారం

మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు వివరణ



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఎపి పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడుతున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి మళ్లీ మొదలయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,148 కోట్లు ఇవ్వడంతో పనులు పునః ప్రారంభం అయ్యాయని చెప్పారు.

2లో

# కేంద్రం నిధులిస్తోంది.. మోడీ ఫోటో పెట్టాల్సిందే

ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు

రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే

లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం

కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక



**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు.

2లో

# నిగ నీడలో దేశరాజధాని

**కట్టుదిట్టంగా పరేడ్ పరిసరాలు**

**15000 మంది పోలీసుల మోహరింపు.. 70 కంపెనీల పారామిలటరీ బలగాలు**

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని నిఘా నీడలో ఉన్నది. దేశ రాజధాని రిపబ్లిక్‌డే వేడుకలకు ముస్తాబవుతున్న తరుణంలో ఎలాంటి భద్రతా లోపాలూ తలెత్తకుండా ఉండేందుకు 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు, 15,000 మందికి పైగా పోలీసులను మోహరించడంతో పాటు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా ఉండటంతో

9లో

# రాజ్యసభకు విజయసాయి రాజీనామా

**ఆమోదించిన ఛైర్మన్ జగదీప్ ధన్కడ్**

**వైకాపాతో విభేదాలు లేవన్న విజయసాయి**

**తనలాంటి వారు ఎందరు వెళ్లినా జగన్ ప్రభతగ్గదని వెల్లడి**

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** వ్యక్తిగత కారణాలతోనే వైకాపా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశానని విజయసాయిరెడ్డి తెలిపారు. జగన్‌కు విషయం తెలిపే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని అన్నారు. తనలాంటి వారు ఎందరు బయటకు వెళ్లినా జగన్‌కు వచ్చిన నష్టం లేదన్నారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా లేఖ సమర్పించానని..



2లో

# పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

**మండలానికో గ్రామం ఎంపిక చేసి అందచేత**

**గ్రామసభలో లబ్దిదారులు హాజరయ్యేలా చూడాలి**



# నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్దిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్దిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్దిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ది చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు పక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు.

## నేటినుంచి రైతుభరోసా

రైతులకు పెట్టుబడి సాయాన్ని ఈ నెల 26 నుంచి అందజేస్తామని ప్రకటించిన ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు గ్రామాల్లో పర్యటించి సభల ద్వారా వివరాలు సేకరించారు. ఈనెల 20 వరకు భూముల గుర్తింపు పక్రియ నిర్వహించగా, 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు ఏర్పాటు చేసి అనర్హుల జాబితాను ప్రదర్శించారు. భూ భారతి పోర్టల్‌లో నమోదై ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు రైతు భరోసా వర్తించదు.వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామాలవారీగా భూముల గుర్తింపు పక్రియ చేపట్టారు. ప్రతి గ్రామ పట్టాదారు పాసు పుస్తకాల జాబిజాతో పాటు విలేజ్, గూగుల్ మ్యాప్ సహాయంతో గ్రామాల్లో పర్యటించి భూములను పరిశీలించారు. అనంతరం మండల తహసీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లోని సర్వే నంబర్లను పరిశీలించి సాగులో లేని భూములను నిర్ధారించారు. ఇలా గుర్తించిన వాటిని గ్రామసభలో వినిపించి ఆమోదం తీసుకున్నారు. ల్గ÷తు భరోసా పథకం విషయంలో రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం రూ.2 లక్షల రుణమాఫీ మాదిరి కాకుండా సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎన్ని ఎకరాలున్నా అందించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా మొదట ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని మాట తప్పి ఇప్పుడు రూ.12 వేలు ఇస్తామంటుందని, నామ్‌కే వాస్తేగా కాకుండా అర్హులైన రైతులందరికీ ఈ సాయం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు భరోసా ఇవ్వమని ముందే తేల్చారు. ఈ క్రమంలో నేటినుంచి భరోసా పథకం అమల్లోకి రానుంది.

## రాజ్యసభకు విజయసాయి రాజీనామా

దాన్ని ఆయన ఆమోదించారని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడారు. 'ఇంకా మూడున్నరేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశాను. రాజీనామా మాత్రమే కాదు.. రాజకీయాల నుంచి కూడా వైదొలగాలని నిర్ణయించుకున్నాను. వైకాపా 2019లో 151 స్థానాలు సాధించింది. 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి 40 శాతం ఓటింగ్ వచ్చింది. జగన్ అత్యంత ప్రజాదరణ గల నాయకుడు. నాలాంటివాళ్లు వెయ్యి మంది వీడినా ఆయనకు ఉన్న ఆదరణ తగ్గదనేది నా ఉద్దేశం. రాజీనామా నిర్ణయాన్ని లండన్ పర్యటనలో ఉన్న జగన్‌కు ఫోన్‌లో వివరించాను. వైకాపాకు 11 మంది ఎమ్మెల్యేల బలమే ఉంది. నా రాజీనామాతో కూటమి లబ్ది పొందుతుంది' అని విజయసాయిరెడ్డి అన్నారు.అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు విజయసాయిరెడ్డి సమాధానమిచ్చారు. 'సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాకు తెలిసి ఏరోజూ అబద్దాలు చెప్పలేదు. హిందూ ధర్మాన్ని, వెంకటేశ్వరస్వామిని నమ్మిన వ్యక్తిగా అబద్దాలు చెప్పను. వైఎస్ కుటుంబంతో నాలుగు దశాబ్దాలుగా అనుబంధముంది. వైఎస్ రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి,

# వైద్య రంగానికి ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: ప్రపంచ ప్రఖ్యాత గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ దువ్వూరు నాగేశ్వరరెడ్డిని దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మవిభూషణ్ వరించింది. దేశ వైద్య రంగానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆయన్ను తెలంగాణ నుంచి ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ప్రముఖ నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఏపీ నుంచి కళల విభాగంలో పద్మ భూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది. అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగతోపాటు కవి, పండితుడు, ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ, కె.ఎల్. కృష్ణ, మిరియాల అప్పారావు (మరణానంతరం), వాదిరాజు రాఘవేంద్రాచార్య పంచముఖిలను పద్మశ్రీ పురస్కారాలకు ఎంపిక చేసింది. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం 2025 ఏడాదికిగాను శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. మొత్తం 139 పద్మ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం అందులో ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. పురస్కారాల్లో 23 మంది గ్రహీతలు మహిళలు, 10 మంది విదేశీయులు/ఎన్ఆర్ఐలు ఉండగా 13 మందికి మరణానంతరం అవార్డులను ప్రకటించారు. పద్మ అవార్డుల్లో తెలంగాణకు రెండు, ఆంధ్రప్రదేశ్‌కు ఐదు అవార్డులు లభించాయి.

### జాబితాలో మట్టిలో మాణిక్యాలు

దేశ సామాజిక, సాంస్కృతిక పురోగతికి తమ సేవల ద్వారా తోడ్పడుతున్నప్పటికీ పెద్దగా గుర్తింపునకు నోచుకోకుండా మట్టిలో మాణిక్యాలుగా మిగిలిపోయిన 30 మందిని కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలతో గౌరవించింది. వారిలో గోవా స్వాతంత్ర్య పోరాట యోధుడైన వందేళ్ల లిబియో లోబో సర్దేశాయ్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన మహిళా డోలు కళాకారిణి గోకుల్ చంద్ర దే (57) తదితరులు ఉన్నారు.

### దేశం గర్విస్తోంది: మోదీ

పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ రంగాల్లో అసమాన విజయాలు సాధించిన వ్యక్తులను గౌరవించేందుకు దేశం గర్విస్తోందన్నారు. ఆయా రంగాలకు వారు అందిస్తున్న సేవలు, పనిపట్ల చూపుతున్న నిబద్ధత స్ఫూర్తిదాయకమన్నారు.

### తెలంగాణకు అవమానం: సీఎం

హైదరాబాద్: పద్మ పురస్కారాల్లో తెలంగాణకు అవమానం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గద్దర్ (పద్మవిభూషణ్), చుక్కా రామయ్య (పద్మభూషణ్), అందెశ్రీ (పద్మభూషణ్), గోరటి వెంకన్న (పద్మశ్రీ), జయధీర్ తిరుమలరావు (పద్మశ్రీ) వంటి ప్రముఖులను కేంద్రం పరిగణనలోకి తీసుకోకవడం 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. మంత్రులు, అధికారులతో జరిగిన సమావేశంలో ఈ అంశంపై ముఖ్యమంత్రి చర్చించారు. అదే సమయంలో తెలంగాణ, ఏపీ నుంచి ఎంపికైన ప్రముఖులకు సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు. పద్మ పురస్కారాల్లో అన్యాయంపై ప్రధాని మోదీకి లేఖ రాయాలని సీఎం యోచిస్తున్నట్లు సమాచారం.

### అత్యుత్తమ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్

సాక్షి, హైదరాబాద్: ప్రపంచంలోని అత్యుత్తమ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ల్లో డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి (68) ఒకరు. కర్నూల్ మెడికల్ కాలేజీ నుంచి ఎంబీబీఎస్ చదివిన ఆయన 18 మార్చి 1956న విశాఖపట్నంలో జన్మించారు. ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ పేరిట ఆయన నెలకొల్పిన వైద్య సంస్థ దేశవ్యాప్తంగా అత్యుత్తమ వైద్య సంస్థగా పేరు గడించింది. గ్యాస్ట్రో ఎంటరాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ప్రఖ్యాత వైద్య సంస్థ నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో, ప్రొఫెసర్‌గా గుంటూరు మెడికల్ కాలేజీలో విద్యార్థులకు వైద్యవిజ్ఞానాన్ని బోధించారు. తన కెరీర్‌లో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందారు. 2002లో పద్మశ్రీ, 2016లో పద్మభూషణ్ పురస్కారాలు వరించాయి.

### వినమ్రంగా స్వీకరిస్తున్నా: నాగేశ్వరరెడ్డి

'పద్మవిభూషణ్ పురస్కారాన్ని వినమ్రంగా స్వీకరిస్తున్నాను. ఇది నాకొక్కడికే దక్కినది కాదు... ప్రతిరోజూ నాలో నూతన స్ఫూర్తిని నింపే మా పేషెంట్స్, ఏఐజీ టీమ్, మా వైద్య సిబ్బందికి దక్కిన గౌరవం. తమ వ్యథాభరితమైన, అత్యంత క్లిష్టమైన క్షణాల్లో సైతం మమ్మల్ని పూర్తిగా విశ్వసించి, మాలో పట్టుదలను, సేవానిరతిని రగిలించే మా పేషెంట్స్‌కు అత్యుత్తమ వైద్యసేవలందించడంలో మేమెప్పుడూ ముందుంటాం. భారతీయుడిగా, ఈ తెలుగుగడ్డ మీద పుట్టిన వాడిగా ప్రజలందరికీ ఆరోగ్య సేవలందించడానికి పునరంకితమవుతున్నాను. నా దేశాన్ని ఆరోగ్యకరంగా, మరింతగా బలోపేతం చేయడానికి అనునిత్యం శ్రమిస్తాను' అని నాగేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాడుగుల నాగఫణి శర్మ.. ప్రముఖ సంస్కృతాంధ్ర పండితులు, కవి, ద్వి సహస్రావధాని. 1959, జూన్ 8న అనంతపురం జిల్లా, తాడిపత్రి తాలూకా, పుట్లూరు మండలంలోని కడవకొల్లు గ్రామంలో జన్మించారు. మైసూరు విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ, ఢిల్లీ రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ నుంచి 'శిక్షాశాస్త్రి' పట్టా పొందారు. తిరుపతి రాష్ట్రీయ విద్యా పీఠం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందిన మాడుగుల.. 1985- 90 మధ్య కాలంలో కడప రామకృష్ణ జూనియర్ కళాశాలలో సంస్కృతోపన్యాసకుడిగా, 1990ృ92 మధ్య తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్తు అదనపు కార్యదర్శిగా పనిచేశారు. హైదరాబాద్ బర్కత్‌పురలో చాలాకాలంగా సరస్వతీ పీఠాన్ని నిర్వహిస్తున్నారు. అవధాన విద్యలో ఆరితేరిన నాగఫణి శర్మ మాజీ ప్రధానులు అటల్ బిహారీ వాజ్‌పేయి, పీవీ నరసింహారావు, మాజీ రాష్ట్రపతి శంకర్‌దయాళ్ శర్మ వంటి వారి సమక్షంలో ఆశువుగా... అలవోకగా అవధానాలు నిర్వహించి వారి ప్రశంసలు సైతం పొందారు. తన విద్యతో నాగఫణిశర్మ అవధాన సహస్రఫణి, బృహత్ ద్వి సహస్రావధాని, శతావధాని సమ్రాట్, శతావధాన చూడామణి, కళాసాహిత్య కల్పద్రుమ వంటి అనేక బిరుదులు పొందారు. ఇటీవలే ఆయన విశ్వభారతం అనే సంస్కృత మహాకావ్యాన్ని రచించారు.

### ప్రొఫెసర్.. రచయిత సయ్యద్ ఐనుల్ హసన్

రాయదుర్గం: ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్.. విద్యాపరంగా ప్రొఫెసర్, సాహిత్యపరంగా రచయిత. ఆయన ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో 15 ఫిబ్రవరి 1957లో జన్మించారు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలోని పర్షియన్ అండ్ సెంట్రల్ ఏషియన్ స్టడీస్ స్కూల్ ఆఫ్ లాంగ్వేజ్, లిటరేచర్ అండ్ కల్చర్ స్టడీస్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. కాటన్ కాలేజ్ స్టేట్ యూనివర్సిటీలోనూ విధులను నిర్వహించారు. ఆయన 23 జూలై 2021లో మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం (మను) వైస్‌చాన్స్‌లర్‌గా నియమితులయ్యారు. ఇండోృఇరాన్ రిలేషన్స్, లిటరేటర్, కల్చర్ స్టడీస్, ఇండోలోజీ గ్లోబలైజేషన్, ఎడ్యుకేషన్ అంశాలపై ఆయన ఎక్కువ మక్కువ చూపిస్తారు. ఆయనకు సతీమణి అర్షియాహసన్, పిల్లలు కమ్రాన్‌బద్ర్,

# కేంద్రం నిధులిస్తోంది.. మోడీ ఫోటో పెట్టాల్సిందే

తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫొటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు భాజపాలో చేరిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు. 'ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ భాజపాదని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ భారాస నేతలు నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నేను నిధులు తీసుకొస్తే.. వాళ్లు పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులను దారిమళ్లిస్తే.. కొట్లాడి మరీ అడ్డుకున్నానని అన్నారు. కరీంనగర్ కోసం ఎంత కష్టపడినప్పటికీ నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా దూరంపెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు అర్థమైంది. భారాస పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారు' అని బండి సంజయ్ దుయ్యబట్టారు. రేవంత్‌కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. 'రేవంత్‌కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే చేస్తున్నారు. రేవంత్ పనిలో కొత్తదనం ఏమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం అవినీతి ఎక్కడకు పోయింది? కేసీఆర్‌ను జైల్లో ఎందుకు వేయడం లేదు? రేపే అరెస్ట్ అని ఇంకా ఎన్ని రోజులు అంటారు? ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? గ్రీన్ కో కంపెనీ నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు ముట్టాయ్. దావోస్‌కు రెండుసార్లు పోయినా.. పెట్టుబడులపై స్పష్టత లేదు. శ్వేత పత్రం విడుదల చేయాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# విధ్వంసం నుంచి అబివృద్ధి వైపు అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం మళ్లీ రివైవల్ ప్యాకేజీ ఇచ్చిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తులు సైతం నేడు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శలు చేసేవారు ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమైనా తీసుకువచ్చారా?. మాతృభూమి మీద ప్రేమతో వచ్చిన అమరరాజాను వేధించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో అటువంటి వేధింపులు ఉండవన్నారు. ప్రజావేదికతో మొదలైన విధ్వంసం ఐదేళ్లపాటు సాగిందన్నారు. సింగపూర్ వాళ్లకు కూడా జగన్ ప్రభుత్వం విధ్వంసం చూపించిందని.. అందువలనే వాళ్ళు రావడానికి విముఖత చూపించారని తెలిపారు. ఏపీ అంటే గ్లోబల్‌గా అసహ్యం వేసే పరిస్థితికి తీసుకుని వచ్చారని మండిపడ్డారు. రాజకీయాల్లో అర్హత లేని వ్యక్తులు వస్తే ఇటువంటి పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఏపీకి హైదరాబాద్ లేదు అని రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై స్పందించిన సీఎం.. 'నేను హైదరాబాద్‌ను తెలుగు కమ్యూనిటీ కోసం డెవలప్ చేశాను.. దానిని ఎవరూ ఎలా చెప్పుకున్నా పర్వాలేదు' అని తెలిపారు.. జిందాల్ కూడా దావోస్ వచ్చారని... కడప స్టీల్ గురించి స్టార్ట్ చేయమని చెప్పినట్లు తెలిపారు. 95 వేల కోట్లు రూపాయలతో బీపీసీఎల్ రిఫైనరీ ఏపీలో స్టార్ట్ కాబోతుందన్నారు. ఆరునెలల్లో డీపీఆర్ రెడీ అవుతుందన్నారు. దేనికోసం దావోస్ వెళ్లి ఎంవోయూ ఎందుకు చేసుకోవాలని... అవసరం లేదుగా..ఎంవోయూలు చేసుకుంటేనే పరిశ్రమలు వచ్చినట్లు కాదన్నారు. మనం చేసే నెట్‌వర్క్ వలన భవిష్యత్‌లో పరిశ్రమలు వస్తాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను గతంలో అలానే డెవలప్ చేశానని.. అక్కడే తన తరువాత వచ్చిన వాళ్ళు హైటెక్ సిటీని ఎవరూ కూల్చలేదన్నారు. ఏపీలో ప్రజలు వచ్చి తనను కలిసే ప్రజా వేదికను కూల్చేశారని... ఆ తరువాత కూడా విధ్వంసం జరిగిందన్నారు. వ్యవస్థలు కూడా విధ్వంసం జరిగాయన్నారు. రాజధాని లేకుండా చేసి మూడు ముక్కల ఆట ఆడారని మండిపడ్డారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు వచ్చే విమానాలు కూడా తగ్గిపోయాయని తెలిపారు. వారికి ఇచ్చే రాయితీలు కూడా జగన్ ఆపారన్నారు. మళ్ళీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నానని... మళ్ళీ పునర్నిర్మాణం చేస్తున్నానని చెప్పారు. అందువలనే మనం ముందు వీటిపై దృష్టి పెట్టాలి.. వీటితో పాటు పరిశ్రమలు కూడా తెచ్చుకోవాలన్నారు. మన ఫ్రెండ్ షిప్, మన నెట్వర్క్ తప్పనిసరిగా పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.రూ.95 వేల కోట్లతో ర్గి÷నైరీ ఏపీలో స్టార్ట్ కాబోతుంది.

# పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతీ గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

# కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి

## నివాళి అర్పించిన కెసిఆర్ తదితరులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి చీటి సకలమ్మ (82) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మునిరాబాద్‌లోని ఆమె నివాసానికి చేరుకున్న కేసీఆర్.. సోదరి పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులను ఓదార్చారు. కెసిఆర్‌తో పాటు కెటిఆర్, హరీష్ రావు తదితరులుకూడా నివాళి అర్పించారు.సకలమ్మ అంతిమయాత్ర కొనసాగుతున్నది. పూడూరులోని స్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. అంతిమయాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కాగా, కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర. భర్త హన్మంతరావు కొన్నేండ్ల క్రితమే మృతిచెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు.



# నేడు పీపుల్స్‌ప్లాజాలో మహాహారతి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించే భారతమాత మహాహారతిని ఈసారి వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8వ విడత మహాహారతి సందర్భంగా పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాట్లను పపూర్తి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వరుసగా 8వ సారి భారతమాత మహాహారతిని వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం సాయంత్రం పీపుల్స్ఎ÷-లాజాలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని చెప్పారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# కరంనగర్‌లో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

## కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా

## బండి సంజయ్ సమక్షంలో బీజేపీలోకి..



**కరీంనగర్ (క్రైమ్ మిర్రర్):** కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కి బిగ్‌షాక్ తగిలింది. బీఆర్ఎస్‌కి కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా చేశారు. శనివారం బీజేపీలో చేరనున్నారు మేయర్ సునీల్‌రావు. మేయర్‌తోపాటు మరో 10మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. బండి సంజయ్ సమక్షంలో వీళ్లంతా బీజేపీ గూటికి చేరబోతున్నారు. బీఆర్ఎస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు కరీంనగర్ మేయర్ సునీల్‌రావు. అవినీతిని భరించలేకే పార్టీ వీడుతున్నట్టు చెప్పారు. రివర్ ఫ్రంట్, స్మార్ట్ సిటీ.. ఇతర పనుల్లో అవినీతి జరిగిందని..ఆ అవినీతి నేత పేరును త్వరలోనే వెల్లడిస్తానన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా తన చేతిలో ఉందంటోన్న సునీల్‌రావు.. అవసరం వచ్చినప్పుడు గుట్టు విప్పుతానని టీవీ9తో చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. బీఆర్ఎస్‌కు 24 మంది కార్పొరేటర్లు ఉండగా అందులో పది మంది పార్టీ వీడారు. దీంతో బీఆర్ఎస్ బలం 14కు పడిపోనుంది. బీజేపీకి ఇప్పటివరకు 16 మంది కార్పొరేటర్లు ఉండగా బీఆర్ఎస్ నుంచి 10 మంది చేరుతుండటంతో కమలం పార్టీ బలం 26కు చేరుతుంది. కాంగ్రెస్‌కు 12 మంది కార్పొరేటర్లు, ఎంఐఎంకు 8 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఈనెల 26తో కరీంనగర్ కార్పొరేషన్ పాలకమండలి గడువు ముగియనుంది. ఈ సమయంలో మేయర్, కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడటం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్‌కు తనకు గ్యాప్ లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటించిన

# భక్తుల రాకతో కేస్లాపూర్ కిటకిట

## వైభవంగా నాగోబా జాతర





**ఆదిలాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆదివాసీల ఆరాధ్య దైవం, మెస్రం వంశీయుల కులదైవమైన కేస్లాపూర్ నాగోబా భక్తుల పూజలు అందుకొనున్నాడు. వారం రోజులపాటు భక్తుల రాకతో కేస్లాపూర్ కిటకిటలాడనుంది. పుష్య అమావాస్య రోజున అర్ధరాత్రి పవిత్ర గంగాజలంతో నాగోబా అభిషేకం తర్వాత మహాపూజ ప్రారంభించి నాగోబా జాతర ప్రారంభం కానుంది. అందుకోసం మెస్రం వంశీయులు ఈనెల 10వ తేదీన కేస్లాపూర్ నుంచి గంగాజల పాదయాత్ర చేపట్టి వందల మైళ్ళు కాలినడకన గోదావరిలోని హస్తలమడుగు వద్దకు చేరుకుంది. పవిత్ర గంగాజలాన్ని సేకరించి తిరుగు ప్రయాణంలో ముందస్తుగా చేపట్టిన ఆచార సాంప్రదాయాల్లో మొదటి ప్రధాన ఘట్టాన్ని పూర్తిచేసుకుని ఇంద్రవెల్లిలో ఇంద్రాదేవికి మహాపూజ నిర్వహించారు. ఆపై కాలినడకన పవిత్ర గంగాజలంతో మెస్రం వంశ పెద్దలు వారి వెంట మేస్రం వంశ కుటుంబాలు ఎడ్లబండ్లతో కుటుంబ సమేతంగా కేస్లాపూర్ లోని మర్రిచెట్ల వద్దకు చేరుకున్నారు. శనివారం నుంచి రెండు రోజులపాటు మర్రిచెట్ల వద్దనే బస చేసి సాంప్రదాయ ఆచార కార్యక్రమాలను కొనసాగిస్తారు. ఈనెల 28వ తేదీ నాడు కేస్లాపూర్ లోని నాగోబా ఆలయ ప్రాంగణంలోని గోవాడ వద్దకు చేరుకుని, గంగాజలంతో నాగోబా ఆలయానికి మెస్రం వంశీయులు చేరుకుంటారు. ఆలయ శుద్ధి తర్వాత అర్ధరాత్రి నాగోబాకు పవిత్ర గంగాజలంతో అభిషేకం నిర్వహించి మహాపూజ ప్రారంభించనున్నారు. అనంతరం నాగోబా జాతర ప్రారంభం కానుంది. నాగోబా జాతర ఏర్పాట్లపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎండోమెంట్ అధికారులు,ఇతర జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై అధికారులు పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా నాగోబా జాతరకు సంబంధించిన పరిసర ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. మర్రిచెట్టు ప్రాంతం, కోనేరు, గోవాడ్, త్రై బజార్, స్టాల్స్, దేవాలయ ప్రాంతం, తదితర ప్రాంతాలలో చేపడుతున్న పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లు, చేపట్టవలసిన పనుల వివరాలను వివిధ శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు.

### త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ రాజార్షి షా

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ఆయా ముఖ్యమైన శాఖలకు సంబంధించిన విధులను షిఫ్ట్ ల వారిగా కేటాయించడం జరిగిందనీ, వారం రోజుల పాటు జరిగే నాగోబా జాతరలో సంబంధిత అధికారులు విధులు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యమైన కూడళ్లలో ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని, ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని, తిరుగు ప్రయాణం చేసేంతవరకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. జాతరకు పొరుగున ఉన్న మహారాష్ట్రతో సహా సుదూర ప్రాంతాల నుండి ఉన్నతాధికారులు, ఆదివాసీ మెస్రం వంశీయులు, తదితర భక్తులు ఈ జాతరకు తరలివస్తారని అన్నారు. సమీక్షలలో అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మహ జాతర నాగోబా జాతర అని, ఈ జాతరను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలనీ అన్నారు. ముఖ్యంగా జాతరకు సంబంధించి ప్రతి బస్ కు నాగోబా జాతర నిర్వహించు స్టిక్కర్లను అతికించాలని, నాగోబా జాతర అన్ని జిల్లాలకు తెలిసేలా అన్ని బస్టాండ్ లలో, బస్‌లకు స్టిక్కర్లు వేయాలని తెలిపారు. ముఖ్యంగా జాతర లో హెూటల్స్, తినుబండారాలు, తదితర వ్యాపారులు కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆహారం కలుషితం కాకుండా, నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు ఏరోజుకారోజు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆహారాభద్రతా కమిటి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. నాగోబా జాతరకు సంబంధించి అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, బారికేడ్లు, పోలీస్ బందోబస్తు, పోలీస్ క్యాంప్ ను ప్రతి ఏడాది లాగే ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అన్నిచోట్ల ప్రత్యేక పోలీసు బందోబస్తును తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

# మళ్లీ మోసం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు

## స్థానిక ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎర్రబెల్లి దయాకర్‌రావు



**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందు వల్లే కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోస్తున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజా దర్బార్, గ్రామసభలు, ఇంటింటికీ తిరిగి మూడు విడుతలుగా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా న్యాయం జరుగలేదని విమర్శించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రజలు ఆశలో ఉన్నారని చెప్పారు. వరంగల్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాది కాలం పాటు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తున్నారని చెప్పారు. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల మాటలకు పొంతన లేదని మండిపడ్డారు. గ్రామ సభలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. మంత్రులు, ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలకు పోయి నీతులు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. దావోస్ పెట్టుబడులు శుద్ధ అబద్ధమని, రేవంత్ రెడ్డి మాటలన్నీ బోగస్ అని చెప్పారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను అబద్ధపు మాటలతో మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిమ్మిక్కులు చేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. పోలీసులు, అధికారులను కార్యకర్తలుగా వాడుకుంటున్నారని చెప్పారు. ఇకనైనా హామీలన్నీ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. కరీంనగర్ కలెక్టర్‌పై మంత్రి పొంగులేటి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు. చిల్లర మాటలు మాట్లాడే కాంగ్రెస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ప్రజల తిరుగుబాటు ఎలా ఉంటుందో కాంగ్రెస్‌కు తెలుస్తుందన్నారు. భూతిక దాడులు చేస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అబద్ధపు మాటలు, కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నన్నపనేని నరేందర్ అన్నారు. కొండా సురేఖకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులకే మళ్లీ కొబ్బరికాయలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామసభల్లో లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇస్తామన్న హామీలు ఒక్కటి కూడా నెరవేరడం లేదని చెప్పారు. వరంగల్‌లో ప్రజా పాలన కాదని, ప్రజా కంటక పాలన కొనసాగుతున్నదని విమర్శించారు. పట్టణంలో కనీసం మంచినీటి సరఫరా కూడా సరిగ్గా చేయడం లేదంటూ మండిపడ్డారు.

# వ్యాపారులు చేస్తున్నప్పుడు ఐటీ దాడులు సహజమే

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు శనివారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖులపైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు. తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు. తన తల్లి వయసు 81 ఏళ్లని, ఈ నెల 19న (ఐటీ సోదాలు జరుగుతున్న రోజు) ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
ఎడిటోరియల్
ఆదివారం
4
26-1-2025

**ఎడిటోరియల్**



# ఆధ్యాత్మిక పర్యాటకంగా భారత్

144 ఏళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో విదేశీ టూరిజంలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ముఖ్యంగా బారత్ లో జరిగే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అమెరికా, యూకే వంటి దేశాల నుంచి పర్యాటకులు పోటెత్తుతున్నారు. దీంతో భారత్ ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా మారుతుందన్న సూచనలు కనిపిస్తున్నాయి..ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళకు దేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దేశంలోని మతపరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు యేటా మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల నుంచి దేశంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాకు తరలి వస్తున్న పర్యాటకుల్లో 21.4 శాతం పెరుగుదల కనిపిస్తుంది. ప్రముఖ వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫాం అట్లీస్ నివేదికల ప్రకారం.. దాదాపు 48 శాతం ఆధ్యాత్మిక ప్రయాణ వీసా అప్లికేషన్లు మహా కుంభ్ వంటి పెద్ద ఈవెంట్‌లు, తీర్థయాత్రలకు లింక్ చేసినట్లు వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మహా కుంభమేళా.. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన కార్యక్రమాల్లో ఒకటి. 42 మిలియన్ల మంది యాత్రికులు కుంభ్ మేళాకు వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం దేశీయ, అంతర్జాతీయ సందర్శకులకు, భక్తులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో జా, జఐ వంటి దేశాల నుంచి కూడా ఆధ్యాత్మిక పర్యాటకుల సంఖ్య కూడా ఎన్నో రెట్లు పెరిగింది. వీరిలో మంది ప్రామాణికమైన, జీవితాన్ని మార్చే అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు. సహస్రాబ్ది ఆధ్యాత్మిక యాత్రికులలో 66? మంది మహిళలు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు. సాంప్రదాయ పర్యాటక కార్యకలాపాల కంటే ఆధ్యాత్మిక, అర్ధవంతమైన ఈవెంట్ల కోసం ఎక్కువ మంది యువత సెలవులను కేటాయిస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంలో కనిపించిన ఈ కొత్త ట్రెండ్.. గ్రూప్ ట్రావెల్ పట్ల ఆసక్తిని పెంచుతోంది. సమూహ ఆధ్యాత్మిక అనుభవాల కోసం ఇన్‌బౌండ్ ప్రయాణం కోసం ఏకంగా అప్లికేషన్లు 35 శాతం పెరిగాయట. గ్రూప్ టూరిజంలో భాగంగా పర్యాటకులు పవిత్ర ప్రదేశాలను సందర్శించినప్పుడు.. అక్కడి ఆచారాలలో పాల్గొనేందుకు అసక్తి చూసుతున్నారు. ముఖ్యంగా భారత్ ఆధ్యాత్మిక పర్యాటకం గత కొన్నేళ్లుగా బాగా పుంజుకుంది. వారణాసి, రిషికేశ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఈ జాబితాలో ముందున్నాయి. ఇక్కడకు ప్రతి యేట మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వస్తుంటారు. గంగానది పక్కన ధ్యానం చేయడానికి, సాయంత్రం హారతి చూడటానికి అమితాసక్తి కనబరుస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధికి అధికారులు కూడా తీర్థయాత్రల చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలు, వసతిని అప్‌గ్రేడ్ చేశారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక అన్వేషకులను స్వాగతించడానికి, మరిన్ని అనుభూతులను అందించడానికి భారత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. మహా కుంభ్ వంటి అరుదైన కార్యక్రమాలకు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడం, దాని ఆధ్యాత్మిక వారసత్వంపై పెరుగుతున్న ప్రపంచ ఆసక్తి వల్ల.. భారత్ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారనుంది.



# నిరంకుశ విధానాలను మొగ్గలోనే తుంచేయాలి !



ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి కనీసం 8 గంటల పని కాలాన్ని సాధించి మేడే జరుపుకుంటున్న వేళ ఇటీవల అందుకు భిన్నంగా కొందరు కార్పోరేట్లు చేస్తున్న వ్యాఖ్యలు దీనిని అవహేళన చేసేలా ఉన్నాయి. అంతెందుకు ఉద్యోగులను పని యంత్రాలుగా భావిస్తున్నారు. నిరంతరం ఊడిగం చేసేలా..ఇల్లూ వాకిలి వదిలేసి పనికే పరిమితం కావాలన్న వీరి నిరంకుశ ఆలోచన విధానాలను ఆదిలోను తుంచేయాలి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబోతున్న వేళ విపక్షాలు ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాలి.

పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రతల లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియ కుండా చేస్తున్నారు. నిజానికి ఈ సమయంలో అయినా ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలు నిర్దేశించే లా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం ఉంటే చెప్పకుండానే ఉద్యోగులు శ్రమిస్తుంటారు. ఇక అసలు విషయానికి వస్తే....వారానికి 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గపు వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసాయి. 'ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? భార్యను ఎంతసేపు తదేకంగా చూస్తూ కూర్చుంటారు? ఆదివారం పూట కూడా పనిచేయించలేక పోతున్నందుకు బాధపడుతున్నాను' అని అయన అన్నారు. కొన్నాళ్ల క్రితం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. వారానికి 70గంటలు పనిచేయాలని నారాయణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90 గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై కార్మికలోకం సహజంగానే ఆగ్రహిస్తోంది. ఇది పారిశ్రామిక విప్లవం తొలినాళ్లలో కనిపించిన బానిస మనస్తత్వానికి నిదర్శనం. దీనిని ఆదిలోనే అరికట్టాలి. కేంద్రం దీనిపై ఎలాంటి స్పందనా చూపలేదు.అందుకే విపక్షాలు పార్లమెంట్ సమావేశాల్లో దీనిని ప్రస్తావించి , ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారి మనస్తత్వాన్ని ఎండగట్టాలి. అవసరమైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవులు,కార్మిక చట్టాలు చట్టుబండలు అవుతున్న వేళ వీరు ఇలా రెచ్చిపోతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఉద్యోగులను యంత్రాలుగా చూస్తున్నారు. భారతీయ కార్మికుల రక్త, మాంసాలను దోచుకోవడానికి పోటీ పడుతున్నారన్న భావన కలుగుతోంది. ఇలాంటి వారిని నిగ్గదీయాలి. ఇదే సమయంలో కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు, రియల్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న దినసరి కూలీలు ఇప్టపికే వెట్టి చాకిరీ చేస్తున్నారు. ఇలాంటి వారి గురించి ఆరా తీయాలి. కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. హర్ష్ వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్యలలోని హేతుబద్దతను తప్పు పట్టారు. కార్పొరేట్‌-మతశక్తుల కూటమిగా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా లేబర్‌కోడ్‌లను రూపొందిం చింది. ప్రస్తుతమున్న గరిష్ట పనివేళలను మార్చడానికి ఆ కోడ్‌లలో ప్రతిపాదించింది. కార్మిక సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో లేబర్ కోడ్‌లను ఇంకా నోట్గి÷ చేయలేదు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పనిగంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఉత్పత్తిని పెంచడానికి, ఆర్థిక వృద్ధిని సాధించడానికి కార్మికులు ఎక్కువ గంటలు పని చేయాలని కొన్ని కార్పొరేట్ శక్తుల మాదిరిగానే ప్రభుత్వాలు కోరుకుంటుం డటం గమనార్హం.

ఇది కార్మికుల రక్తమాంసాలతో కార్పొరేట్లకు లాభాలను వండి, వడ్డించే దుర్మార్గ చర్య! పనిగంటలు పెంచితే కార్మికులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉందంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరిక ఈ సందర్భంగా గర్తించాలి. నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారి పోతుంది. నిజానికి దేశాభివృద్ధికి ఆటకం కలిగిస్తున్న అంశాలేమిటి? ప్రస్తుత సంవత్సరం జిడిపి 6.4 శాతానికి తగ్గుతుందని, నాలుగేళ్లలో ఈ స్థాయి పతనం ఎప్పుడూ లేదని జాతీయ గణాంకాల సంస్థ తెలిపింది. ప్రజల వద్ద కొనేందుకు డబ్బు లేకపోవడంతో దేశీయ మార్కెట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఫలితమిది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న వారి వాస్తవ ఆదాయంలోఎటువంటి పెరుగుదల లేదు. దానికి తోడు ద్రవ్యోల్బణం వెంటాడుతోంది. నిరుద్యోగం ఏటికేడాది పెరుగుతూనే ఉంది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి ప్రభావాలు మార్కెట్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ వ్యయాన్ని తగ్గిస్తోంది. రైతుల పంటలకు కనీస మద్దతు ధర లభించడంలేదు. ఉపాధిహామీ నిధుల్లోనూ కేంద్రం కోత పెట్టింది. కార్మికులు శ్రమించి అధికోత్పత్తి చేసినా మార్కెట్లలో కొనే నాధుడు లేని పరిస్థితి నెలకొంది. ఈ అస్తవ్యస్థ విధానాలు మారాలి. సరైన విశ్రాంతి, వినోదంతోనే కార్మికలోకం అసాధ్యమైన విజయాలను సైతం సుసాధ్యం చేస్తుందన్న నిజాన్ని పాలకవర్గాలు గుర్తించాలి. ఎనిమిది గంటల పని హక్కును పోరాడి సాధించుకున్న కార్మికవర్గం మళ్లీ అలాంటి పోరాటాలు చేసైనా దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని తాజా ఘటనలు గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి. మనుషులను బానిసలుగా భావించే వర్గాలను గుర్తించి చీల్చి చెండాడాలి.

## కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

**మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..కెసిఆర్ సిఎం**

**సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్**

కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు.కాంగ్రెస్ అబద్ధసే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కొత్తగా నిధులివ్వకపోగా గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధులను నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడుప దాటడం లేదన్నారు.

## కెన్నడీ హత్యలో నిజాలు బయటకు వచ్చేనా?

**దర్యాప్తు చేసిన కనుగొనాలనే తపాత్రయంలో ట్రంప్**

**అధ్యక్షుడి ఆదేశాలతో కదలనున్న ఫైలు**

అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో జోరు పెంచారు. నిత్యం పదుల సంఖ్యలో కార్యనిర్వాహక ఉత్తర్వుల పై సంతకాలు చేస్తున్న ఆయన.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నడీ , మాజీ సెనెటర్ రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, పౌర హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యలకు సంబంధించిన దస్త్రాలను బహిర్గతం చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.జాన్ ఎఫ్.కెన్నడీ హత్యకు సంబంధించిన పూర్తి రికార్డులను ఎలా బహిర్గతం చేస్తారన్న దానిపై 15 రోజుల్లోపు ప్రణాళిక సమర్పించాలని నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌ను ట్రంప్ ఈ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఇక, రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యల దస్త్రాల విడుదలపై 45 రోజుల్లోగా ప్లాన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేసిన తర్వాత ఓవల్ ఆఫీసు నుంచి ట్రంప్ మీడియాతో మాట్లాడారు. 'ఇవి చాలా పెద్ద విషయాలు. ఇందులో నిజానిజాల కోసం కొన్ని దశాబ్దాలుగా చాలా మంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. హత్యల వెనుక ఏం జరిగిందో తెలుసుకునే హక్కు బాధిత కుటుంబాలు, అమెరికా ప్రజలకు ఉంది. అన్ని విషయాలు బయటకొస్తాయి. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నా' అని అధ్యక్షుడు వెల్లడించారు. జాన్ ఎఫ్. కెన్నడీ హత్యపై ట్రంప్ గతంలోనూ పలుమార్లు మాట్లాడారు. ఆయన మరణించి

60 ఏళ్లు అవుతోందని, ఇప్పటికీ ఆ హత్య రహస్యంగానే ఉందని వ్యాఖ్యానించారు. తాను తిరిగి వైట్‌హౌస్‌కు వస్తే.. ఆ పత్రాలన్నింటినీ బహిర్గతం చేస్తానని ఎన్నికల ప్రచారం సమయంలో హామీ ఇచ్చారు. 1961లో అమెరికాకు 35వ అధ్యక్షుడిగా జాన్ ఎఫ్.కెన్నడీ బాధ్యతలు చేపట్టారు. 43 ఏళ్లకే ఆ పీఠాన్ని అధిరోహించిన అతి పిన్న వయస్కుడిగా అరుదైన ఘనత సాధించారు. 1963 నవంబరు 22న టెక్సాస్ పర్యటనకు వెళ్లగా ఆయనపై దాడి జరిగింది.



కాన్వాయ్‌లో ప్రయాణిస్తుండగా.. దుండగుడు వెనుక నుంచి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ హత్య కేసులో తొలుత లీ హార్వే అనే వ్యక్తిని అరెస్టు చేయగా.. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో అతడు కూడా హత్యకు గురయ్యాడు. హార్వేను చంపిన వ్యక్తిని అరెస్టు చేసి శిక్ష వేయగా.. కొంతకాలం తర్వాత అతడు క్యాన్సర్‌తో మరణించాడు. నాటి నుంచి కెన్నడీ హత్య ఘటన రహస్యంగానే ఉంది.అమెరికా అటార్నీ జనరల్, సెనెటర్‌గా పనిచేసిన రాబర్ట్ ఎఫ్. కెన్నడీ 1968లో హత్యకు గురయ్యారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు డెమోక్రటిక్ పార్టీ ప్రైమరీలు జరుగుతున్న సమయంలో ఇది చోటుచేసుకుంది. లాస్ ఎంజెలెస్‌లోని అంబాసిడర్ హోటల్‌లో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించి బయటకు వస్తుండగా.. రాబర్ట్‌పై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. నిందితుడిని పాలస్తీనాకు చెందిన సిర్హాన్‌గా గుర్తించారు. హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ కూడా 1968లోనే ఓ ర్యాలీలో మాట్లాడుతూ హత్యకు గురయ్యారు.

# పెళ్లి చేసుకోమన్నందుకే శివ లీలను అంతం చేశాడు

**షాద్ నగర్ ఏసీపి రంగస్వామి**

**కన్హా శాంతి వనంలో వార్డెన్ గా పనిచేస్తున్న నేరస్తుడు**

**రెండు హత్యలు, మరో హత్యాయత్నం కేసుల్లో దేవదాసు**



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, షాద్ నగర్:** సంగమేశ్వర లాడ్జిలో ఒక మహిళను దారుణంగా హత్య చేసిన నిందితున్ని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మహిళ హత్య కేసు మిస్టరీని ఛేదించారు. షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) రంగస్వామి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పట్టణ సీఐ విజయ్ కుమార్ ఎస్సైలు సుశీల, బలరాం తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. హత్య చేసింది రౌడీషీటర్ అంద్రి దేవదాసు కందివనం గ్రామ పంచాయతీ పిట్టలగూడ గ్రామానికి చెందిన మహిళా కూలి శివలీల (25) చేగురు లోని ప్రముఖ ఆశ్రమం కన్హా శాంతి వనంలో స్వీపర్ గా పనులు చేపడుతుంది. అదే ఆశ్రమంలో ప్రైవేట్ వార్డెన్ గా ఇంటర్ కాలేజీలో పనిచేస్తున్న కర్నూలు జిల్లా బండమీది అగ్రహారం గ్రామం గోనెగండ్ల మండలానికి చెందిన దేవదాసు మృతురాలితో సహా జీవనం చేస్తున్నాడు. నిందితుడు బిఏ డిగ్రీ మరియు డిప్లొమా ఈసీఈ చదివి 2012లో ఇంద్ర సుహాసిని తో పెళ్లి చేసుకున్నాడు. అతనికి ఇద్దరు కూతుళ్లు సంసార విషయంలో మనస్పర్థలు వచ్చి దేవదాసును భార్య విడిచిపెట్టి పుట్టింటికి వెళ్ళిపోయింది ఆ తర్వాత కాంటాక్ట్ బేసిక్ పై జూనియర్ లైన్మెన్ గా ఆంధ్రప్రదేశ్ లో పనిచేశాడు. ముద్దాయి నేరచరిత్రను పరిశీలిస్తే కర్నూలు జిల్లా బైలుప్పల గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళతో పరిచయం చేసుకొని సహజీవనం చేశాడు కొన్ని రోజుల తర్వాత ఆమె వేరే అతనితో మాట్లాడుతుంది అని అనుమానం వచ్చి తన మోటార్ సైకిల్ పై లక్ష్మీని తీసుకువెళ్లి ఆమె గొంతు నిలిపి హత్య చేశాడు. ఆమె శవాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టాడని ఎసిపి రంగస్వామి వివరించారు. అదేవిధంగా 2024 మరో కేసులో కర్నూలు జిల్లా కేంద్రంలో 2023 డిసెంబర్ నెలలో సిల్వర్ జూబ్లీ కాలేజీ దగ్గర ఒక టిఫిన్ సెంటర్లో ఉండే మరో మహిళ లక్ష్మీతో పరిచయం చేసుకొని ఆమెతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు ఇట్టి విషయం ఆమె భర్త రమేష్ కు తెలిసి వారిని కలవనీయకపోవడంతో 2024లో ఆమె భర్త అడ్డు తొలగించాలని వాళ్ళ ఇంటికి వెళ్లి భర్త రమేష్ పై కత్తితో దాడి చేసి హత్య ప్రయత్నం చేశాడు. ఇటి కేసులు త్రీటౌన్ కర్నూల్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ పోలీసులు ఓపెన్ చేశారని ఎసిపి తెలిపారు. దేవదాసు పై నిఘా ఎక్కువైందని అక్కడి నుండి మకాం మార్చి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామకు వచ్చాడు. కన్హా శాంతి వనంలోని కెసిసి కాలేజ్ లో వార్డెన్ గా పనిచేస్తూ హౌస్ కీపింగ్ చేస్తున్న మృతురాలు పిట్టల శివనీలతో పరిచయం పెంచుకున్నాడు. భర్త లేని శివనీల నిందితుడిని మాటలు నమ్మి మోసపోయి అతనితో శారీరక సంబంధం ఏర్పరచుకుంది. పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి మోసం చేశాడు. జనవరి 20వ తేదీన ఉదయం 9 గంటలకు షాద్ నగర్ కు పిలిచి స్థానిక శ్రీ సంగమేశ్వర లాడ్జికి 202 రూము బుక్ చేసుకొని ఆమెను అదే రోజు తన అడ్డును తొలగించుకునేందుకు చీర కొంగుతో ముడివేసి ఊపిరి ఆడకుండా చంపేశాడని ఏసీపీ తెలిపారు. ఆమె శరీరం పై గల బంగారు వెండి వస్తువులను దొంగిలించి బైక్ పై పారిపోయాడు. వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తును కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి ఆదేశాలతో శంషాబాద్ డిసిపి రాజేష్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్ స్థానిక ఏసిపి రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సీఐ విజయ్ కుమార్, ఎస్సైలు బలరాం సిబ్బంది జాకీర్ కరుణాకర్ నరేందర్ రాజేష్ సాయి చంద్ర రఫీ రాఘవేందర్ సహకారంతో నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నట్లు తెలిపారు సిబ్బందికి తగిన రివార్డులను అధికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందని ఏసీపి రంగస్వామి మీడియాకు తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా అవసరాల నిమిత్తం చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ అన్నారు. పద్మశ్రీహిల్స్, రాధానగర్, కె.కె.నగర్, తిరుమల గార్డెన్ కాలనీలలో 7 కోట్ల హెచ్ఎండిఏ నిదులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను, ఐదు లక్షలతో రాధానగర్ కాలనీలో ప్యాచ్‌వర్క్, ఇంకుడు గుంతల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నమన్నారు. ఇందలో భాగంగా కోట్లాధి రూపాయలను వెచ్చించి నూతన రోడ్ల పనులను చేయిస్తున్నామన్నారు. ఈ పనులు పూర్తైతే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. ఈ పర్యటనలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్కిల్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ ముఖ్య అత్యీథిగా హాజరై సిబ్బంది, అధికారుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత విద్య కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సాయం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలో నివాసముంటున్న కేరళ రాష్ట్రానికి చెందిన నిరుపేద యువతి జూన జాన్సన్ ఎయిర్ ఫోర్స్ చదువాలని కోరికతో ఆర్థిక స్థోమత లేకపోవడంతో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను కలిశారు. ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి విద్యార్థినికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపింది.







## ఏఐ హాక్‌డే 2025లో ఎంజీఐటీ విద్యార్థులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** గండిపేట్‌లోని మహాత్మ గాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శనివారం ఏఐ హాక్‌డే 2025 సదస్సును నిర్వహించారు. ఇది స్వేచ్ఛ సంస్థ బ్రెయిన్ చైల్డ్, ఈ ఈవెంట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఏఐసీటీఈ, యూజీసీ ఈ సంవత్సరం ఏఐ సంవత్సరంగా ప్రకటించడంతో శనివారం ఎంజీఐటీ నుంచి సుమారు 75 టీంలు ప్రతి టీంలో ముగ్గురు సభ్యులు వివిధ విభాగాలైన సీఎస్ఈ, ఈటీ, ఐటీ, ఈసీఈ, ఈఈఈ, ఎంసీటీ, ఎంఎంఈ నుంచి పాల్గొంటున్నారు. ఎంజీఐటీ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి విద్యార్థులను ఆశీర్వదించి ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. ఇందులో నైపుణ్యం, ఆవిష్కరణ, సృజనాత్మకత, టీమ్ వర్క్ అవసరం అని తెలిపారు. ప్రొఫెసర్ కె.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాల్గొనడమే కాకుండా కృషితో విజయం సాధించాలని ప్రోత్సహించారు. ప్రొఫెసర్ టి.వి.రజనీకాంత్ మాట్లాడుతూ ఎంజీఐటీ విద్యార్థులకు ఈవెంట్‌లో మార్గదర్శనం, ప్రోత్సహాన్ని అందించాలని జ్యూరీ సభ్యులను అభ్యరించారు. హెచ్‌వోడీలు డాక్టర్ సి.ఆర్.కె.రెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ ఎం.రమాబాయి, కోఆర్డినేటర్ శ్యామ్‌సుందర్, ఇతర ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ ఈ కార్యక్రమాన్ని పర్యావేక్షిస్తున్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొన్న విద్యార్థులందరూ మేనేజ్మెంటుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ శ్వేతా రవీందర్ రెడ్డి పెళ్లి రోజు వేడుక..

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు ఏడు దొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి దంపతుల యెక్క పెళ్లి రోజు వేడుక శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని తన నివాసం లో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో నాంపల్లి మండలానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొని వారిని పుల దండ, శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల బి ఆర్ ఎస్ ఎస్ టి సెల్ అధ్యకులు సపావత్ సర్దార్, నరసింహుల గూడెం మాజీ సర్పంచ్ బల్గూరి విష్ణువర్ధన్, నాంపల్లి మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు యం డి జహంగీర్, నాంపల్లి మండల బి ఆర్ ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు, మండల బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కార్యదర్శి టేకులపల్లి లింగుస్వామి, బి ఆర్ ఎస్ మండల నాయకులు జెల్లల సైదులు, రాపోతు సత్యనారాయణ, వీరమల్ల భిక్షం గౌడ్, సగర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## పుప్పాలగూడ కురుమ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం...



**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప దేఆవలయంలో మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంఘం అధ్యక్షులు సురేష్‌కురుమ, కోశాధ్యక్షులు మహేష్‌కురుమలు తెలిపారు. గత అర్థ శతాబ్దానికి పైగా ఆనవాయితీ ప్రకారం స్థానిక కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప దేవాలయ కమిటి ద్వారా మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుతున్నామన్నారు. యథావిధంగా పుప్పాలగూడ బీరప్ప దేవాలయ కమిటి కురుమ సంఘం ఆధ్వర్యంలో ఈ సంవత్సం కూడా కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు మొదలైయ్యాయని తెలిపారు. ఈ శుభ తరుణంలో జనవరి 26వ తేదీన ఆదివారం 8.45 గంటలకు తెలంగాణ మాజీ మంత్రి, ప్రస్తుత సిద్ధిపేట శాసన సభ్యుడు, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు తన్నీరు హరీష్‌రావు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అధ్యక్షులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలు హాజరుకానున్నారన్నారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కురుమ సంఘం గండిపేట మండల ఉపాధ్యక్షుడు గుట్టమీది నరేందర్, సంఘం సభ్యులు గోరుకంటి విఠల్ తదితరులు కోరారు.

## ప్రభుత్వమే బ్యాటరీ బస్సులను కోని నడిపేలా చూడాలి



గండిపేట్(క్రైం మిర్రర్): సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి విధులు సబ్సిడీలను ఆర్టీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బ్యాడ్జీలు ధరించి శనివారం రాజేంద్రనగర్ డిపో ఆర్టీసీ కార్మికులు విధులకు హాజరైయ్యారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ల డిపో కమిటిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజనల్ కార్యదర్శి ఎస్.కృష్ణ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు గ్యారెంటీ చేసేందుకు ఆర్టీసీలో విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతుందని, ఆర్టీసీలు స్వయంగా వాటిని సమకూర్చుకునే వెసులుబాటును కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల పథకంలో మార్పులు చేయాలని, ఆర్టీసీలే నేరుగా విద్యుత్ బస్సులుకోని నడిపేలా విధానంలో సవరణ చేసి నిధులు సమకూర్చాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న సబ్సిడీ ఇన్సెంటివ్‌లను ఆర్టీసీలకు ఇవ్వాలని అన్నారు. ప్రైవేట్ విద్యుత్ బస్సులు రావడం వల్ల అనేక మంది డ్రైవర్లు మెకానికులు మిగులుగా తేలుతారని వారి విధులు ప్రశ్నార్థకంగా పడతాయని అన్నారు. ప్రజల అవసరాల మేరకు బస్సులు పెంచాలని, ఎంవి యాక్టు 2019లో సవరణలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్లకు అతీతంగా కార్మికులందరూ డిమాండ్ చేస్తూ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైయ్యారు.

## ఎలక్ట్రానిక్ బైక్ షోరూమ్‌లో అగ్నిప్రమాదం

**45 వాహనాలు అగ్నికి ఆహుతైన బైక్‌లు**






గండపేట్(క్రైం మిర్రర్): ప్రమాదవశాత్తు ఓ బైక్ షోరూమ్‌లో మంటలు చెలగేరిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం హైదర్‌గూడ నలందనగర్‌లో ఏడిఎం ఈ బైక్ షోరూమ్ ఉంది. ఇక్కడ ఎలక్ట్రికల్ బైక్స్‌ను విక్రయిస్తుంటారు. శనివారం ఒక్కసారిగా షోరూమ్‌కు మంటలు వ్యాపించాయి. నిమిషాల వ్యవధిలో మంటలు చెలరేగడంతో పాటు అగ్నికి తోడు దట్టంగా నల్లటి పొగ వ్యాపించింది. ఈ బైక్ బ్యాటరీ కావడంతో దూరంగా పరుగులు తీసిన స్థానికులు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పక్కనే ఉన్న వ్యాపార సముదాయాలకు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. గంట పాటు శ్రమించి మంటలను పూరిత్తగా అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనలో మొత్తం 45 ఎలక్ట్రానిక్ బైక్‌లు కాలిపోయినట్లు తెలుస్తుంది. సుమారు కోటి రపాయల ఆస్తినష్టం జరిగినట్లు అంచనా. షాట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్థిక వ్యవస్థను బిఆర్ఎస్ ఆగం చేసింది

## కేంద్ర సహకారం లేకున్న సంక్షేమ పథకాలు ఆగవు : మంత్రి పొన్నం ప్రభాకర్

### కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉద్యోగాలు.. సమస్యలు లేని నియోజకవర్గంగా మహేశ్వరం: కిచ్చెన్న

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): ఫోర్త్ సిటీలో ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్, బీసీ వెల్ఫేర్ కు సంబంధించిన అన్ని వ్యవస్థలను ఏర్పాటు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు,10కోట్ల విలువైన శంకుస్థాపనలు మంత్రి పొన్నం, కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కలిసి చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయటంపై మండిపడ్డారు. ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2లక్షల రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసాపై అర్హులందరికీ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కెఎల్ఆర్ కృషి వల్ల మహేశ్వరం నియోజకవర్గానికి వచ్చిన 10కోట్ల స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్స్ తో కాలనీల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి, సమస్యలు లేని మహానగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించేందుకు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన పొన్నం రావటం సంతోషమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యోగాల భర్తీ జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు,



రేషన్ కార్డులు త్వరలో ఇస్తామని, పేదలందరికీ రేషన్ షాపుల ద్వారా త్వరలోనే సన్నబియ్యం ఇవ్వటం జరుగుతుందని, నిరుపేదలు లేని నియోజకవర్గంగా మహేశ్వరాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా పలు కమిటీ ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు వజ్రాయుధం...!

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని,18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 76వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి జిల్లా అధికారులు, విద్యార్థులు ఓటర్ల అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరూ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిపించికోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన వారికీ ఓటు హక్కు కల్పిస్తూ ఎపిక్ కార్డ్స్ పంపిణీ చేశారు. ప్రజాస్వామ్యంలో 85 సంవత్సరాల నుండి ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్ కు ఈ సందర్భంగా సన్మానం చేశారు. ఓటరు అవగాహన కార్యక్రమాలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ లింగ్యా నాయక్, సుదీర్, డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా స్వీప్ అధికారి సత్తార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ అలీ, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31 వ తేదీన కేసీఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కేసీఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ను ఈ నెల 31వ తేదీన నిర్వహించనున్నామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్నామని అన్నారు. గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు 9703899933, 8309269046, 9346924773, 7299090036 నెంబర్లలో సంప్రదించాలని అన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు రూ.5116 చెల్లించాలని అన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.75 వేలు, రెండవ బహుమతిగా రూ.50 వేలు, మూడవ బహుమతిగా రూ.25 వేలను ప్రకటించారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 28వ తేదీ లోపు సంప్రదించాలని సూచించారు.








# ఓటు భవితకు బాట

## జాతీయ ఓటర్ల దినోత్సవంలి

### కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో "జాతీయ ఓటర్ల దినోత్సవం" జరుపుకోవడం జరిగింది.

**కోదాడ జనవరి 25 క్రైమ్ మిర్రర్ :** కళాశాల తెలుగు అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు నిర్వాహకులుగా కొనసాగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఎన్నికల్లో అందరూ విధిగా ఓటేయాలని, మతం, జాతి, కులం, సంఘం, భాష అనే బేధాలు లేకుండా నిర్భయంగా ఓటు వేయాలని యువతకు పిలుపునిచ్చారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు జి.వెంకన్న మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి ఓటు దేశ భవిష్యత్తుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతోందన్నారు. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని, అలా చేయకపోతే సమాజ అభివృద్ధి కుంటుపడుతుందని అందుకే ప్రతి ఒక్కరూ జ్ఞానంతో ఓటు వేయాలని అన్నారు. ప్రజల మనసును గెలుచుకునే వారిని ఎన్నుకోవాలని, అందరూ విధిగా ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. తదనంతరం కళాశాల సిబ్బంది చేత, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ చేత, విద్యార్థుల చేత "ఓటర్ల ప్రతిజ్ఞ" చేయించిన అనంతరం వాలంటీర్స్ చేత ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.యాదగిరి,వి.బల భీమారావు, జి.నాగరాజు, ఆర్ .రమేష్ శర్మ, ఎం. రత్నకుమారి, పి. రాజేష్, బి. రమేష్ బాబు, పి. తిరుమల, ఇ.సైదులు, ఎన్.రాంబాబు, కె.శాంతయ్య, యన్.జ్యోతి, ఆర్.చంద్రశేఖర్, ఎస్. వెంకటాచారి, టి.మమత, డి.యస్.రావు మొదలగువారు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రాపర్టీ నేరాల నియంత్రణ కు ప్రత్యేక దృష్టి సారించాలి

## ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి

పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు జనవరి 25 న్యూస్ : కన్విక్షన్ శాతం పెంచాలి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సి.సి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలి : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్.,రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి , మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి ,ఎసిపి , సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా %UI% కేసులు, గ్రేవ్ UI లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, SC/ST UI% కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, POCSO 'కసుల పరిష్కారం, NDPS% యాక్ట్ కేసుల, పెండింగ్ కేసులపై రామగుండము పోలీస్ కమీషనర్ అనురాగ్ 8ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) సమీక్షా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ..... పోలీస్ స్టేషన్ ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి దాని గురించి డిసిపి, ఎసిపి , సిఐ ల స్థాయిలో రివ్యూ చేసి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

- అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు.
- నమోదైన కేసులకు సంబంధించినటువంటి పెండింగ్ లో ఉన్న ఆర్ ఎఫ్ ఎస్ ఎల్, ఎఫ్ ఎస్ ఎల్, పి ఎంఎ, డిఎన్ఏ, మెడికల్ సర్టిఫికెట్స్ ఎస్సీ ఎస్టీ కేసులలో క్యాస్ట్ సర్టిఫికెట్స్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వచ్చేలాగా చూడాలన్నారు.
- ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలి. పాత నేరస్థులపై నిఘా ఉంచి జైలు నుండి రిలీజ్ అయ్యే వారి కదలికల పై పర్యవేక్షణ ఉండాలి. కమిషనరేట్ పరిధిలో జరిగిన నేరాల మాదిరిగా ఒకేలా పక్క జిల్లాలో జరిగినవా లేదా అని తెలుసుకోవాలి నిందితులను పట్టుకొన్నారా అనే వివరాలు తెలుసుకోవాలి. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలి రికవరీ శాతాన్ని పెంచాలి ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని, సూచించారు.
- నేరాల నియంత్రణకు విసిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి సిసి కెమెరాల ప్రాముఖ్యత, ఉపయోగం పై ప్రజలకు అవగాహనా కల్పించి కెమెరాల ఏర్పాటు కు కృషి చేయాలి.
- అసహజ మరణాలు, మిస్సింగ్ కేసుల గురించి డి సి పి, ఎసిపి , సిఐ ల స్థాయిలో ప్రత్యేకంగా రివ్యూ చేయాలి. మహిళలు, బాలికలు మిస్సింగ్ పై ప్రత్యేక నిఘా పెట్టి త్వరితగతిన కేసులు పరిష్కరించాలని, ఎవరైనా తప్పి పోయినట్లు ఫిర్యాదు అందినచో ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి తప్పి పోయిన వ్యక్తి యొక్క వివరాలతో కూడిన ఫోటో అన్ని పోలీస్ స్టేషన్ల కు పంపించి సంబంధిత వెబ్ సైట్ లో పొందు పరచాలని ఆదేశించారు. అదే విధంగా అసహజ మరణాలు దర్యాప్తు చేయునపుడు మృతుని మరణానికి గల కారణాలను లోతుగా పరిశోధించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తగు విధంగా పరిష్కరించాలని సూచించారు.
- ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలి.
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రతి సబ్ డివిజన్, ప్రధాన పట్టణ పోలీస్ స్టేషన్ లలో తప్పనిసరిగా డ్రోన్ ఉండాలి. డ్రోన్ సహాయంతో పెట్రోలింగ్ నిర్వహించాలి. పోలీస్ డ్రోన్ పెట్రోలింగ్ ద్వారా ప్రజల రక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు నియంత్రణకు ఏరియల్ నిఘా కూడా జరుగుతుంది అని ప్రజలకు భరోసా కల్పించాలి.
- బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి , ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని, ప్రజావాణి, %జజజ% ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతిన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. దానికి సంబందించిన రిప్లై లను పంపించాలి.
- పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి.
- గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, కేసులు నమోదు చేయాలని సిపి గారు అధికారులకు సూచించారు.
- ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పనితీరు ఫీడ్ బ్యాక్ కోసం ఏర్పాటు చేసిన %ఙ=% క్యూ ఆర్ కోడ్ పోస్టర్స్ ను ఏర్పాటు చేసిన ప్రజలకు అవగాహనా కల్పించాలి.
- గతం సంవత్సరం కంటే ట్రాఫిక్, ఎన్ఫోర్స్మెంట్ శాతం పెరగాలి, నేరాల శాతం తగ్గాలి.
- పెండింగ్ ట్రయల్ గ్రేవ్ కేసులలో వాదనల సమయం లో తప్పనిసరిగా %ంష్ట్రశీ% లు గౌరవ కోర్ట్ కు హాజరై పబ్లిక్ ప్రాసిక్యూటర్ తో మాట్లాడి నిందితులకు తప్పక శిక్ష పడేలా కృషి చేయాలి.
- %చీదీఔ%'%ం% ఎగ్జిక్యూట్ కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలి.
- త్రీ లేయర్ పద్ధతి ద్వారా %చీదీఔ%'%ం% ఎగ్జిక్యూట్ చేయాలి మొదట కమీషనరేట్ పరిధిలోని, రెండు రాష్ట్ర పరిధిలో, మూడవ లేయర్ లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ %చీదీఔ%'%ం% ను విభజించి ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సిపి గారు సూచించారు.
- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. రోడ్డు సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యం కల్పించాలి. స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలి. ఈ చాలన్స్, రోడ్డు ప్రమాదలకు ప్రధాన కారణం అతి వేగం కావున స్పీడ్ గన్ తో అతివేగం తో ప్రయాణం చేసే వారికి జరిమానాలు విధించాలి అని సూచించారు.
- ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏసీపీ ట్రాఫిక్ నరసింహులు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, ఏ ఓ శ్రీనివాస్, సిసి అర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు, కృష్ణ, శ్రీధర్,ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,ఆర్ఐ లు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్,సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో జెండా కార్యక్రమంలో పెట్టాలి

## మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 25 :** గణతంత్ర దినోత్సవం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో జెండా కార్యక్రమంలో పెట్టాలని మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు దేశ ప్రజలకు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవం రోజున గ్రామాలలో జెండా కార్యక్రమంలో ప్రతి జెండా వద్ద ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలు పెట్టాలని సూచించారు. ఎందుకంటే జనవరి 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినం కాబట్టి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఫోటో పెట్టాలని ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. 1947 ఆగస్టు 15 మన భారతదేశానికి స్వతంత్రం వచ్చింది కానీ మన దేశాన్ని నడిపించే నాయకులు ఉన్నారు కానీ విధివిధానాలు చట్టాలు బ్రిటిష్ వారియే ఉండేవన్నారు. మన భారతదేశాన్ని నడిపించటానికి ఒక చట్టం కావాలని డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షుని ఆధ్వర్యంలో ముసాయిదా కమిటీ వేయడం జరిగిందన్నారు. ఆ కమిటీకి చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు గడువు పట్టిందని చెప్పారు. ఈ రాజ్యాంగాన్ని ఎంతోమంది ప్రపంచ మేధావులు వివిధ దేశాలు తిరిగి కొన్ని అంశాలను దత్తత తీసుకొని రాసిన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందని ఆయన తెలిపారు. రాజ్యాంగం లేకపోతే మన భారతదేశంలో స్వేచ్ఛ హక్కు ఉండేది కాదని ఆయన తెలిపారు.

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు

**ముఖ్య అతిథిగా హాజరైన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**బెల్ట్ షాపుల నిర్మూలనతో క్రైమ్ రేట్ తగ్గింది**

**నాకు ఏ పదవి వచ్చినా అది నాకు బాధ్యతే.. కిరీటం కాదు**

**పేదలకు అన్యాయం చేసే అవినీతిపరులను వదిలిపెట్టేది లేదు: ఎమ్మెల్యే**





**చౌటుప్పల్ జనవరి 25, (క్రైమ్ మిర్రర్):** పేదలకు అన్యాయం చేసే అవినీతిపరులను వదిలిపెట్టేది లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. చౌటుప్పల్ ప్రాంతంలో పొల్యూషన్ ఎక్కువగా ఉందని, స్థానిక నాయకులు పొల్యూషన్ విషయంలో రాజీ పడొద్దు అని సూచించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. కొండూరు రోడ్ లోని స్థానిక గాంధీ పార్క్ లో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఏర్పాటు చేసిన స్టాళ్లను, 601 గాంధీ ప్రతిమల ప్రదర్శనను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి 100 మంది విద్యార్థుల మధ్య కూర్చుని ఆయన చరకా తిప్పారు. అనంతరం ఇదే వేదికపై చౌటుప్పల్ పురపాలక పాలకవర్గాన్ని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే ప్రతి నిమిషం సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన భారతీయ సాంప్రదాయ ఆట "మల్కంబ్" ప్రదర్శన చాలా బాగుందని కితాబునిచ్చారు. రేపటితో పురపాలక పాలకవర్గ సభ్యుల పదవీ కాలం ముగుస్తుండటంతో చౌటుప్పల్ పురపాలక కౌన్సిలర్లు అందరికీ అభినందనలు తెలిపారు. ఆస్తులు అంతస్తులు ముఖ్యం కాదని ఆరోగ్యమే ముఖ్యమని ఆయన సూచించారు. ఈ ప్రాంతంలో కాలుష్యం ఎక్కువై ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయంలో స్థానిక నాయకులు రాజీ పడొద్దని పిలుపునిచ్చారు. తనకు ఏ పదవి వచ్చినా అది బాధ్యత మాత్రమేనని కిరీటం కాదని అన్నారు. మంచి పనులు చేసే నాయకులు ప్రజల హృదయాల్లో ఉంటారని, మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత నాతోపాటు మీ అందరిపై కూడా ఉందని అన్నారు. తన రాజీనామాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల గురించి 24 గంటలు ఆలోచిస్తున్నానని, ఉన్న సమస్యల పరిష్కరించడానికి 24 గంటలు సరిపోవడం లేదన్నారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి టార్గెట్గా పనిచేస్తున్నానని తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో మునుగోడు నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. బెల్ట్ షాపుల నిర్మూలనతో క్రైమ్ రేట్ తగ్గిందని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ సొమ్ము, పేదల సొమ్ము జోలికి పోవద్దని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ జడ్పీటీసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మొగుదాల రమేష్ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉద్యోగం పేరుతో భారీ మోసం

**మిర్యాలగూడలో ఇద్దరు అరెస్ట్**

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు**



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మకంగా మాటలు చెప్పి నిరుద్యోగ యువత వద్ద భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసిన కేసులో ప్రధాన నిందితులైన రాసపుత్ర రాఘవేందర్ అలియాస్ రాజు, రాళ్లపల్లి శ్రీధర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు శనివారం విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.

**మోసం వివరాలు :** విద్యానగర్ ప్రాంతంలో "గ్రామీణ ఉద్యోగ సేవా కేంద్రం" పేరుతో నకిలీ కార్యాలయం నిర్వహించి, నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు కేసు విచారణలో వెల్లడైంది. నిందితులు బాధితులకు ఫేక్ ఆర్డర్ కాపీలు, నియామక పత్రాలు అందించి ఉద్యోగాలు కల్పిస్తామంటూ నమ్మించారు. డబ్బులు తిరిగి ఇవ్వమని బాధితులు అడిగినప్పుడు ప్రాణహాని బెదిరింపులు ఇచ్చినట్లు డీఎస్పీ తెలిపారు.

**బాధితులు, నష్టం వివరాలు:** పేరుఉద్యోగంవసూలు చేసిన నగదువేముల వంశీహోం గార్డ్రూ. 12,00,000వేమూరి రేణుకఎఎన్ఎం కాంట్రాక్ట్రూ. 3,00,000కమ్మెంపాటి పుష్పలతఅటెండర్రూ. 1,10,000సందరమోని హనుమంతుహోం గార్డ్రూ. 6,00,000సంపత్ రెడ్డిహోం గార్డ్రూ. 6,00,000లావురి నాగరాజురుణాల రికవరీ ఏజెంట్రూ. 1,50,000పగిల్ల శంకర్కంప్యూటర్ ఆపరేటర్రూ. 7,00,000మొత్తంరూ. 45,10,000

**నిందితుల అరెస్టు:** వేముల వంశీ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, శనివారం విద్యానగర్‌లోని గ్రామీణ ఉద్యోగ సేవా కేంద్రంపై దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 1,50,000 నగదు, రెండు స్మార్ట్‌ఫోన్లు, కొన్ని రెస్యూమ్‌లు స్వాధీనం చేసుకున్నారు.

**పారారీలో ఉన్న నిందితులు:** హైదరాబాద్‌కు చెందిన ఖాసిం, మిర్యాలగూడకు చెందిన రాళ్లపల్లి నారాయణ, పర్వతమ్మ ఇంకా పరారీలో ఉన్నారని డీఎస్పీ వెల్లడించారు.

**పోలీసుల అభినందనలు:** మోసకేసు విచారణలో కీలకంగా పనిచేసిన మిర్యాలగూడ 1 టౌన్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ పి.నాగార్జున, ఎస్ఐ ఎ.సైదిరెడ్డి, ఇతర సిబ్బందిని డీఎస్పీ రాజశేఖర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. బాధితులకు న్యాయం చేయడానికి పోలీసు విభాగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు విధిస్తామని డీఎస్పీ హామీ ఇచ్చారు. ఇలాంటి మోసాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉద్యోగ అవకాశాల పేరుతో డబ్బులు వసూలు చేసే వారి పట్ల సజాగ్రత్తగా వ్యవహరించాలని డీఎస్పీ సూచించారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్

**యాక్సిడెంట్ లపై అవగాహనలో భాగంగా హెల్మెట్ ల పంపిణి**

**ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ భారం కాదు భద్రత.బైక్ పై హెల్మెట్ ఫ్యామిలీ..సేఫ్ ఫ్యామిలీ : పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంథనిరఘు జనవరి 25 న్యూస్:** ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ భారం కాదు భద్రత అని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ గారు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా హెల్మెట్‌తో ప్రాణానికి భద్రత అని అవగాహనా కల్పిస్తూ మంచిర్యాల పట్టణం లో మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో మహిళకు, సీనియర్ సిటిజన్స్, మున్సిపల్ సిబ్బంది కి 150 హెల్మెట్ లను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఏదో ఒక రకంగా యాక్సిడెంట్ కు గురై ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే, ఇలా చనిపోతున్నవారిలో ఎక్కువగా హెల్మెట్ లేకుండా ప్రయాణించేవారే అని బైక్ నడిపే వ్యక్తితో పాటు పిలియన్ రైడర్(వెనుక కూర్చునే వ్యక్తి)కి కూడా కచ్చితంగా హెల్మెట్ ఉండాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు సేఫ్టీ, రోడ్డు ప్రమాదాల నివారణపై స్కూల్స్, కళాశాల, ప్రజలకు, డ్రైవర్స్ కు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. వాహనాల తనిఖీ సమయం లో వాహనదారులను నిలిపి హెల్మెట్ వలన ఉపయోగాలు, ద్విచక్ర వాహనదారు లు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే ప్రతీ ఒక్కరూ సీటు బెల్టు ధరించాలని సూచిస్తూ లేదంటే జరిమానా చెల్లించాల్సి ఉంటుందని తెలియచేయడం జరుగుతుంది అన్నారు. ద్విచక్ర వాహనదారులు సురక్షితంగా ఇంటికి వెళ్లడమే ప్రధాన ధ్యేయంగా భావించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ఆకస్మికంగా ప్రమాదం జరిగినపుడు ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని అన్నారు. వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుంటూ సురక్షితంగా ప్రయాణించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా ప్రయాణించకుండా సురక్షితంగా ఇంటికి చేరడం వలన ఇంటిల్లిపాదీ ఆనందంగా ఉంటారని అన్నారు. ప్రాణం విలువ తెలుసుకొని ప్రయాణించాలని



కోరారు. హెల్మెట్ స్పాన్సర్ చేసిన TRSMADIST అధ్యక్షుడు MD అజీజ్ (తవక్కల్ పాఠశాల), TRSMA మంచిర్యాల పట్టణ అధ్యక్షులు కొమ్ము దుర్గాప్రసాద్, %ఐతీంఘి ణ×ూ% వైస్ ప్రెసిడెంట్, MD ఉస్మాన్ పాషా RAISING SON పాఠశాల, %ఐ=ూపీూ% మందమర్రి జనరల్ సెక్రటరీ శ్రీమతి లత శ్రీ, మంచిర్యాల కళాశాలల ప్రెసిడెంట్ రమణ గారులను సీపీ గారు శాలువ తో సత్కారించి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., మంచిర్యాల ఎ సి పి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి జాడి నరసింహులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన బొర్వాట్ల యువకులు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 25 :** హత్నూర మండల బోర్పట్ల గ్రామానికి చెందిన యువకులు ఎమ్మెల్యే సునీత రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ కొప్పు నరసింహులు కుమారుడు కొప్పు పవన్ కళ్యాణ్ నర్సాపూర్ ఎమ్మెల్యే నాయకత్వంలో 20 మంది యువ బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల అభ్యర్థుల గెలుపుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తన తండ్రి పనిచేసిన పార్టీల్లో పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీకాంత్, నర్సింలు యువకులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం హర్షణీయం

**సేవలను గుర్తించిన కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదాలు**

**మోత్కుపల్లి మాజీ సర్పంచ్ రాంచందర్**



**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు(2025)రావడం హర్షణీయమని మొయినాబాద్ మండలంలోని మోత్కుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్ (రత్నం)ఆనందం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ సేవలను గుర్తించినందుకు కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదములన్నారు. విశాలమైన భారతంలో ఆయన సేవలకు గాను అత్యంత అరుదైన విశిష్ట పురస్కారం వరించడంతో అణగారిన వర్గాలు ఆనందంలో చిందులెస్తోందని రాంచందర్ తెలిపారు.

## ఆఖరిగా సమావేశమైన మున్సిపల్ కార్యవర్గం



చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం శనివారం ఆఖరిగా కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. ఐదేళ్ల పాలన పై ఒకరితో ఒకరు అనుభూతిని పంచుకున్నారు. చేపట్టిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల పైన చర్చించారు. తమ పదవీకాలంలోనే కరోనా, ఉప ఎన్నిక సంభవించడం వంటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సమావేశంలో చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకన్న, కమిషనర్ మున్వర్ అలీ, కౌన్సిలర్లు కోడి వెంకన్న, మంచుకొండ కీర్తి సంజయ్,అన్నెపర్తి శేఖర్, అనంత మంగమ్మ గిరిధర్, కొండ్రెడ్డి యాదయ్య, చిలుకూరి రాధిక శ్రీనివాస్, తోకల వెంకన్న, గుంటి వెంకటేశం, కో ఆప్షన్లు రావిరాల నగేష్, సంకోజు దుర్గమ్మ, ముజ్జు, ఖైరు బేగం వహీద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిగా సామాజిక సేవ చేయడం అభినందనీయం: ఎం ఈ ఓ మల్లికార్జున్



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** కేతేపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నూతనంగా ఉపాధ్యాయుడిగా వచ్చిన గాదేపాక వేలాద్రి తన మొదటి వేతనంతో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం ఈ ఓ మల్లికార్జున రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ సామాజిక సేవ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో చేరే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదులు, ఉపాధ్యాయురాలు ఫాతిమా, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు నక్క యుగేందర్, యు టి ఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, స్థానిక మాజీ సర్పంచ్ కోరే యాదయ్య, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల పల్లి నరేష్ ఎడ్ల కృష్ణయ్య మరియు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వాహన చోదకులు నిబంధనలు పాటించాలి...!

**ట్రాఫిక్ నిబంధనలపై నవాబ్ పేటలో విద్యార్థులచే ర్యాలీ...!**

**నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం...!**

**నవాబ్ పేట్ ఎస్సై కే. అరుణ్ కుమార్...!**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వాహన చోదకులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నవాబుపేట ఎస్సై కే.అరుణ్ కుమార్ అన్నారు.శనివారం నవాబ్ పేట మండల కేంద్రంలో ఎస్సై కే. అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బస్టాండ్ నుండి ఆర్కతల ఎక్స్ రోడ్డు వరకు 300 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు,మండల ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు.అతివేగం, మద్యం తాగి వాహనాలు నడిపించడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటాయని చెప్పారు.ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను వాహనంలో ఎక్కించరాదని అన్నారు.మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఎస్సై శ్వేత,ఏఎస్సై మురళీధర్,సిబ్బంది,వాహనా దారులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఆరు గ్యారెంటీల పథకాలతో ప్రజల కలను నెరవేర్చనున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు**

**పిఎసిఎస్ డైరెక్టర్ -ఉప్పల కృష్ణ**

సంస్థాన్ నారాయణ పూర్, జనవరి 25(క్రైమ్ మిర్రర్): ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ అన్నారు. అనంతరం మాట్లాడుతూ దశాబ్ద కాలం బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు రేషన్ కార్డు కూడా ఇవ్వని గత ప్రభుత్వం.ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని తెలిపారు.అన్ని గ్రామాల ప్రజలు గ్రామసభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారులు సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు.6 ఆరు గ్యారంటీలతో ప్రజల కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధి చెందుతుంది. ప్రతిపక్ష నాయకులు ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు ప్రజలని అయోమయానికి గురిచేసి గొడవలకు దారి తీస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు బయట ప్రజలకు తెలియకుండా వారి అనుకూల వ్యక్తులకు అందించారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులను ప్రజలందరి సమక్షంలో గ్రామ సభలో చూపించి అర్హులకు పథకాలు అందేలా చేస్తుందని దీన్ని చూసి తట్టుకోలేక ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి ప్రజలను అయోమయ స్థితికి తీసుకొస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని ప్రతిపక్ష నాయకుల చర్యలను ఖండించారు.



## రాలిన "వసంత" కుసుమం

**సంతాపం ప్రకటించిన జాతీయ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్త విజయభాస్కర్**



క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :2014-19 మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నుండి జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల మాజీ జెడ్పిటిసిగా బాధ్యతలు నిర్వహించిన గజ్జల వసంత అనారోగ్యంతో శుక్రవారం రోజున మరణించింది. ఈమె మృతి పట్ల జాతీయ బి సి, ఎస్ సి, ఎస్ టి మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త విజయభాస్కర్ సంతాపం ప్రకటిస్తూ భర్త గజ్జల స్వామిని పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా కొత్త విజయభాస్కర్ మాట్లాడుతూ వసంత ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జాతీయ జెండా ఉండవలసిన నియమాలు పాటించాలి

**సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్**



**చౌటుప్పల్, జనవరి 25(క్రైమ్ మిర్రర్):** జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రికా ముఖంగా మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని ఎగరవేసే అధికారులు, రాజకీయ నాయకులు , యూనియన్ అధ్యక్షులు , విద్యాసంస్థలు ఎటువంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని జాతీయ జెండా ముందు గాంధీజీ , అంబేద్కర్ చిత్రపటాలు ఏర్పాటు చేయాలని సంవత్సరంలో రెండుసార్లు గణతంత్ర దినోత్సవం , స్వాతంత్ర దినోత్సవం వేడుకలు కులం , మతం భేదం లేకుండా జరుపుకుంటామని జాతీయ జెండా ఉండవలసిన నియమాలు పాటించాలని ఎటువంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని మన దేశభక్తిని చాటి చెప్పాలని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ ప్రతీక ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కమీషనర్ బి.శరత్‌చంద్ర

గండపేట్(క్రైం మిర్రర్): పారిశుధ్య పనుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కార్మికులు పనులు చేపట్టాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. శనివారం ఉదయం 7 గంటలకు కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్ కాలనీ ప్రధాన రహదారిపై స్వీపింగ్ పనులను, డోర్ టూ డోర్ చెత్త సేకరణ పనులను పరిశలించారు. అలాగే 18వ డివిజన్‌లోని బీవీఎస్ కాలనీలో ప్రజలకు చెత్తను ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు అందించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సురేష్, యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.




## పేదల ఇండ్ల స్థలాలు కొల్లగొట్టేందుకు కుట్ర..!

**5 ఎకరాల 24 గుంటల ఇండ్ల స్థలాల పై కన్ను**

**నరికి పాడేస్తానంటూ హుకుం జారీ**

**పోలీసులను సైతం బెదిరించిన వైనం**

**వెంచర్ చేసిన 12 ఏళ్లకు కొత్త పంచాయతీ**





**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, షాద్ నగర్:** 12 ఏళ్ల క్రితం గ్రామపంచాయతీ లేఅవుట్ ద్వారా వెంచర్ చేసి 100కు పైగా ప్లాట్లను విక్రయించిన వ్యవహారంలో ఎంతోమంది నిరుపేదలు ప్లాట్లను కొనుగోలు చేశారు. సరిగ్గా పుష్కరం తర్వాత ఇళ్ల స్థలాల హద్దులను ధ్వంసం చేసి దౌర్జన్యంతో రౌడీయిజం ప్రదర్శించి అలజడి సృష్టించిన సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం చౌదరి గూడ మండలం లాల్ పహాడ్ చౌరస్తాలో చోటుచేసుకుంది. ఇందులో ఓ బిజెపి నాయకుడు రంగ ప్రవేశం చేసి ఫ్లాట్ కొనుగోలు చేసిన అమాయకులపై జులుం జబర్దస్తి రౌడీయిజం ప్రదర్శించిన వీడియోలు సోషల్ మీడియాలో సైతం వైరల్ అవుతున్నాయి. ఈ సంఘటనలో అర్ధరాత్రి దాటాక గత గురువారం డోజర్లతో ప్లాట్ల హద్దులు చెరిపేసి దౌర్జన్యం చేస్తుండగా కొంతమంది బాధితులు ఇదేమని ప్రశ్నిస్తే వారిపై దౌర్జన్యానికి దిగారు. పోలీసులు అక్కడికి వెళ్లి ఇదే మని ప్రశ్నిస్తే వారిని కూడా బెదిరించారు. గుంపులు గుంపులుగా వెంచర్ లోపలికి ప్రవేశించి ఒక కట్టడాన్ని నేలమట్టం చేశారు. చౌదరిగూడ మండలం లాల్ పహాడ్ చౌరస్తాలో కంకల్ రోడ్డుకు ఎడమవైపున గత 12 ఏళ్ల క్రితం 2013లో సర్వేనెంబర్ 86 లో రెడ్ హిల్స్ రియల్ వెంచర్ ను మహమ్మద్ అబ్దుల్ హాజీ, బిజ్జు నరసింహులు, ఆకుల శ్రీనివాస్, కోనేరు శ్రీనివాస్, బంగారు వెంకటయ్య, కోనేరు బాలాజీ మొత్తం 5 ఎకరాల 24 గుంటలలో వెంచర్ ఏర్పాటు చేశారు. ఇందులో ప్రభుత్వానికి నాలా అనుమతితో 775 గజాల స్థలాన్ని గ్రామపంచాయతీకి కూడా రిజిస్ట్రేషన్ చేశారు. అన్ని ప్లాట్లు 120 గజాల చొప్పున 157 ప్లాట్లు ఏర్పాటుచేసి వందకు పైగా ప్లాట్లను ప్రజలకు విక్రయించారు. 2013 తర్వాత అత్యధిక ప్లాట్లను విక్రయించారు. చౌదరి గూడా చుట్టుపక్కల గ్రామాలు ఇంద్రానగర్, గట్టుపల్లి, చౌదరిగూడ, రాపోల్, పద్మారం, జిల్లేడు, తుమ్మలపల్లి, లచ్చంపేట, ఎలుకగూడెం, తురక ఇంకిపల్లి, ఎంకిపల్లి, కంకల్, అంతారం తదితర గ్రామాలకు చెందిన ఎందరో రైతులు నిరుపేదలు మధ్యతరగతి ప్రజలు ఇళ్ల స్థలాలను నిబంధనల ప్రకారం కొనుగోలు చేశారు.

**రాత్రికి రాత్రి ఫ్లాట్లు విధ్వంసం :** సర్వేనెంబర్ 86లో గల రెడ్ హిల్స్ వెంచర్ లో 12 ఏళ్ల క్రితం ఏర్పాటు అయిన వెంచర్ ప్లాట్ల హద్దులను రాళ్ళను డోజర్ యంత్రం ద్వారా తొలగించారు. భూమిని రాత్రికి రాత్రే చదును చేశారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కొందుర్గు మండలంకు చెందిన బోయ శంకర్ నేతృత్వంలో మరి కొంతమంది పెద్ద యాదయ్య, సూరారం రాములు, సూరారం యాదయ్య, సూరారం మల్లేష్, సూరారం నరసింహులు, సూరారం చంద్రయ్య, సూరారం రవి మరో 50 మంది వరకు గురువారం రాత్రి 11 గంటలు దాటిన తర్వాత వెంచర్లో ప్రవేశించి ప్లాట్ల సరిహద్దులను విధ్వంసం చేశారు. అదేవిధంగా మరుసటి రోజు బోయ శంకర్ ప్లాట్ కొనుగోలు చేసిన అమాయకులపై జులుం ప్రదర్శించారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. చంపేస్తానంటూ నరికేస్తాను చీరి పారేస్తాను అంటూ బోయ శంకర్ బూతులతో విరుచుకుపడ్డ వీడియో వైరల్ అయింది. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హాజీ ఫిర్యాదు మేరకు చౌదరి గుడా ఎస్సై విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బోయ శంకర్ తదితరులపై 329 (3), 324 (4), రీడ్ విత్ 3(5) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. భూమికి సంబంధించిన బంధువులు ఈ వివాదంలో రంగప్రవేశం చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని, నిబంధనల ప్రకారం వీరివద్ద ఎలాంటి డాక్యుమెంట్ రికార్డు లేదనీ, కోర్టుకు వెళ్లిన కుడా ప్రయోజనం లభించలేదని, అందుకే దౌర్జన్యం చేస్తున్నారంటూ బాధితులు పేర్కొంటున్నారు.

బోయ శంకర్ తదితరులు చంపుతామని బెదిరిస్తున్నారు

బోయ శంకర్ తదితరులు తమను చంపుతామని బెదిరిస్తున్నారని వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసిన అమాయకులు కావలి భాస్కర్, అలిగొండ బాబయ్య బుల్లి సురేష్ మహమ్మద్ కరీం సాయిలు కావలిగిరి చంద్రశేఖర్ నర్సింలు మురుగలి నరసింహులు జనార్ధన్ బాబు శ్రీశైలం శేఖర్ సంపత్ మరికొంతమంది బాధితులు మీడియా ముందు వాపోయారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కరుణించి ఈ రౌడీయిజం దౌర్జన్యాల నుండి అమాయకులను కాపాడాలని చేతులెత్తి వేడుకున్నారు. శంకరన్న మమ్మల్ని ఆదుకోండి అంటూ పలువురు రోదిస్తూ కంటతడి పెట్టుకున్నారు. రూపాయి రూపాయి కూడా గట్టి ఆనాడు ఇండ్ల స్థలాలు కొనుగోలు చేశామని ఇప్పుడు ఇక్కడ ఇండ్ల స్థలాలు వదిలేయాలని లేకపోతే ఇక్కడే పునాదులు తీసి అందులో పాతేస్తానంటూ బెదిరిస్తున్నారని మీడియా ముందు వాపోయారు.



# కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**నూతన మున్సిపల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన.......**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.......**

**కోదాడ, జనవరి 25 (క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలుపుతానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు ఆరు కోట్ల రూపాయలతో నూతన మున్సిపాలిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి తన శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం తో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసి రాష్ట్రంలోనే ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కమిషనర్. రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు..

## కోదాడ మున్సిపల్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం

**ప్రజలకు మెరుగైన పాలన అందించారు........**

**ప్రజాసేవకు విరమణ ఉండదు.......**

**పదవి లేకున్నా ప్రజలకు సేవలు అందించాలి.....**

**కోదాడ మున్సిపల్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం.**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.**



**కోదాడ జనవరి 25 (క్రైమ్ మిర్రర్):** పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో కోదాడ మున్సిపల్ పాలకవర్గం ముగుస్తున్న సందర్భంగా చైర్మన్ సామినేని ప్రమీల ఆధ్వర్యంలో వారిని శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం అన్ని విధాలుగా కృషి చేసిందని గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎంతో కష్టపడి పనిచేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కరోనా మహమ్మారి, ఇటీవల వచ్చిన వరదల్లో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం, పారిశుద్ధ్య కార్మికులు తమ శక్తి వంచన లేకుండా అన్ని విధాలుగా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ ప్రజల మన్ననాలను పొందారన్నారు. ప్రజాసేవకు విరమణ ఉండదు అని పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సైఫ్ దాడి కేసులో దర్యాప్తు ముమ్మరం

## సైఫ్ బ్లడ్ శాంపిల్స్ సేకరణ.. సైఫ్ దుస్తులు, నిందితులు దుస్తులు స్వాధీనం



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి కేసులో విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ఇప్పటికే నటుడి వాంగ్మూలం తీసుకున్న పోలీసులు.. తాజాగా సైఫ్ బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించారు. ఘటన సమయంలో ఆయన ధరించిన దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు, నేరం జరిగిన రోజు నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహబాద్ ధరించిన దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. 16వ తేదీ జరిగిన ఘటనలో నిందితుడి దుస్తులపై రక్తపు మరకలు ఉన్నాయని, అవి సైఫ్‌వేనా కాదా అని తెలుసుకునేందుకు పోలీసులు శాంపిల్స్‌ను కలెక్ట్ చేశారు. సైఫ్ దుస్తులు, రక్త నమూనాలతోపాటు నిందితుడి దుస్తులను ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి పంపించారు. ఇక దాడి కేసును పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. సైఫ్ కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆయన భార్య కరీనా కపూర్ పాత్రపైనా దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై కరీనా కపూర్ చెప్పిన వివరాలకు, ఘటన తీరుకు పొంతన కుదరలేదని తెలుస్తున్నది. సైఫ్ పై దాడి జరిగిన సమయంలో కరీనా ఇంట్లోనే ఉంది. ఇంట్లోకి ఒక వ్యక్తి ప్రవేశించాడని, పనిమనిషిపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో అతన్ని ప్రతిఘటించే క్రమంలో సైఫ్‌పై దాడి జరిగిందని కరీనా చెప్తూ వచ్చారు. దుండగుడిని గదిలో బంధించామని, తర్వాత అతడు తప్పించుకుపోయాడని పోలీసులకు చెప్పారు. అయితే, పోలీసులు సీన్ రీ క్రియేట్ చేయగా.. ఘటన తీరుకు, సైఫ్ ఇంట్లో వాళ్లు చెప్తున్న సమాచారానికి పొంతన లేదని తెలుస్తున్నది. కరీనా, పని మనిషిని వేర్వేరుగా విచారించి, తర్వాత ఇద్దరిని కలిపి విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. అత్యంత భద్రతతో కూడిన అపార్ట్‌మెంట్‌లోకి కుటుంబ సభ్యులు లేదా పనివారి సాయం లేకుండా కొత్త వ్యక్తి ప్రవేశించే అవకాశం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా రాలేదు : రోజా

## హింసాత్మక ఘటనలతో పెట్టుబడులకు వెనుకంజ



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** దావోస్ పర్యటన చేసిన చంద్రబాబు బృందానికి దారి ఖర్చులు కూడా దండగే అయ్యాయంటూ వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా ఎద్దేవా చేశారు. పొరుగు రాష్ట్రాలు లక్షల కోట్ల పెట్టుబడులతో తిరిగి వస్తే...చంద్రబాబు ఉత్తచేతులతో ఇంటిముఖం పట్టారని ఘాటుగా విమర్శించారు. పెట్టుబడిదారులు ఆసక్తిచూపకపోవడానికి లోకేశ్ పదేపదే చెబుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగమే కారణమన్నారు. ఏపీలో హింసాత్మక, కక్షపూరిత చర్యల కారణంగానే పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని రోజా విమర్శించారు. ఏపీ ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపై మాజీమంత్రి రోజా చురకలంటించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని ఆమె ఆరోపించారు. అధికారులపై అక్రమ కేసులుపెట్టి వేధిస్తుంటే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారన్నారు. రాష్ట్రంలో నిత్యం దాడులు,అత్యాచారాలు ఎక్కువయ్యాయని....నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిపోయిందని రోజా విమర్శించారు.ఇలాంటి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరికి మాత్రం ఆసక్తి ఉంటుందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం వల్లే పెట్టుబడులు రావడం లేదని దుయ్యబట్టారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని...రోడ్లపైనే నరుక్కుంటున్నారని ఆమె ఘాటుగా విమర్శించారు. కోట్లు ఖర్చుపెట్టి విమానాల్లో దావోస్ వెళ్లిన చంద్రబాబు,లోకేశ్ ఒక్క ఒప్పందం కూడా చేసుకోలేకపోయారని రోజామండిపడ్డారు. రూ.20 కోట్లు ఖర్చు చేసి దావోస్ వెళ్లి ఉత్త చేతులతో ఊపుకుంటూ వచ్చారన్నారు. ప్రత్యేక విమానాలు, ఫైవ్‌స్టార్ హోటళ్లకు కోట్లు ఖర్చు చేశారన్నారు. గతంలో జగన్ దావోస్ వెళ్లినప్పుడు లక్షా 20 వేల కోట్లు పెట్టుబడులు తెచ్చారని....విశాఖలో గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.13.5 కోట్లు పెట్టుబడులు పెట్టించారని రోజా గుర్తు చేశారు.ఇప్పుడు ప్రధాని మోడీ ప్రారంభిస్తున్న ప్రాజెక్టలన్నీ గతంలో జగన్ తీసుకొచ్చినవేనని ఆమె గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ ఉండగా....చంద్రబాబు తన కుమారుడు లోకేశ్‌ను దావోస్ తీసుకెళ్లాడని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్‌ను దావోస్ ఎందుకు తీసుకెళ్లలేదని ఆమె ప్రశ్నించారు. దావోస్‌లో ఒక్కటంటే ఒక్క ఒప్పందం జరగకపోవడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు ఏడు నెలల పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలో లక్షా 32వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని...ఏపీకి ఎందుకు రాలేదని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పే కట్టుకథలు ఏపీ ప్రజలు విన్నారు గానీ..ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు పట్టించుకోలేదని రోజా విమర్శించారు. వైఎస్ జగన్ పాలన చూసి అదానీ,అంబానీ, జిందాల్ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని...చంద్రబాబు పాలన బేరీజు వేసుకుని పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారని రోజా విమర్శించారు. పెట్టుబడులు తీసుకురాకుండా ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబు బృందం ఏపీలో అడుగుపెట్టిందని రోజా ప్రశ్నించారు. దావోస్‌లో భారీ పెట్టుబడులు తెచ్చి 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు ఊదరగొడితే యువత ఆశగా ఎదురుచూసిందని రోజా అన్నారు. తెలంగాణ రూ.1.32 లక్షల కోట్లు, మహారాష్ట్ర 15.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నాయని రోజా తెలిపారు. దేశంలో అందరికన్నా సీనియర్ రాజకీయ నాయకుడినంటూ గొప్పలు చెప్పుకునే చంద్రబాబు మాత్రం ఒక్క రూపాయి ఒప్పందం కూడా చేసుకోలేదన్నారు. తన కుమారుడిని ప్రమోట్ చేసుకునేందుకు దావోస్ తీసుకెళ్లారు తప్ప...పెట్టుబడులు సాధించడానికి కాదన్నారు.

# పూణేలో వణికిస్తున్న అరుదైన వ్యాధి

## పెరుగుతున్న కేసుల సంఖ్య

**ముంబై, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్రలోని పూణేలో అరుదైన వ్యాధి కలకలం రేపుతోంది. గులియన్ బారే సింగ్రోమ్ అనే నాడీ సంబంధిత వ్యాధి విజృంభిస్తోంది. ఈ వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఒక్క పూణేలోనే దాదాపు 73 మంది ఈ ప్రమాదకరమైన మెదడు వ్యాధి బారిన పడ్డారని సమాచారం..వీరిలో 47 మంది పురుషులు, 26 మంది స్త్రీలు ఉన్నారు. 14 మందిని వెంటిలేటర్లపై ఉంచినట్లు రాష్ట్ర ఆరోగ్య అధికారులు తెలిపారు. వ్యాధి ఒక్కసారిగా పెరగడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోంది. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి వ్యాధి సోకిన వారిని గుర్తిస్తున్నారు. ముందస్తుగానే ప్రజల్లో అవగాహన కలిపిస్తోంది. ఇంతకీ గులియన్ బారే సింగ్రోమ్ ఎలా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయనేది ఇక్కడ తెలుసుకుందాం..గులియన్ బారే సింగ్రోమ్ కండరాల కదలికను నియంత్రించే నరాలను ప్రభావితం చేస్తుంది. ఇది కండరాల బలహీనత, కాళ్లు ,లేదా చేతుల్లో సంచలనాన్ని కోల్పోయేలా చేస్తుంది. మింగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ, నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఈ వ్యాధి లక్షణాలు పరిశీలించినట్టయితే, కాళ్లు , చేతుల్లో బలహీనత మొదలువుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి దారి తీస్తుందని చెబుతున్నారు. ఇది సాధారణంగా సంక్రమణ తర్వాత అభివృద్ధి చెందుతుందని వివరించారు.

# విజయసాయిరెడ్డి రాజీనామాను ఆమోదించిన రాజ్యసభ చైర్మన్

## వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు

## జగన్‌తోనే మాట్లాడకే నిర్ణయం తీసుకున్నా : విజయసాయిరెడ్డి



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కు విజయసాయిరెడ్డి తన రాజీనామా పత్రం సమర్పించారు. వ్యక్తిగత కారణాలతో రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. చెప్పినట్లుగానే శనివారం నాడు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయగా, తన రాజీనామాను ఉపరాష్ట్రపతి వెంటనే ఆమోదించారని విజయసాయిరెడ్డి తెలిపారు. అనంతరం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. లండన్ పర్యటనలో ఉన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడిన తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నాను. వెన్నుపోటు వ్యాపారాలు, వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు. రాజకీయాల నుంచి కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారు. నేను అబద్ధం చెప్పడం లేదు. నా మీద ఎలాంటి ఒత్తిడి లేదు. ఏదైనా ఉంటే ధైర్యంగా ఎదుర్కొనే తత్వం నాది. కేసులకో, ఎవరికో భయపడే వ్యక్తిని కాదు. భయమనేది నా బ్లడ్ లోనే లేదు. పదవికి న్యాయం చేయడం లేదని భావించి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. ఎవరికైనా దమ్ముంటే నేను డబ్బులు తీసుకుని రాజీనామా చేసినట్లు నిరూపించండి' అని విజయసాయిరెడ్డి సవాల్ విసిరారు. మా వియ్యకుండు నా క్లాస్ మేట్. తరువాత నేను ఛార్టెడ్ అకౌంటెంట్ అయ్యాను. ఆయన వ్యాపారంలోకి వెళ్లారు. నా కూతుర్ని ఆయన కొడుకుకు సంబంధం చేసుకున్నప్పుడే మరోసారి కలిశాను. వాళ్లకు ఏ వ్యాపారాలు ఉన్నాయో నాకు పూర్తిగా తెలియదు. నేను నిరంతరం నా పనులు, రాజకీయాలపై మాత్రమే ఫోకస్ చేశా. కేవీ రావుతో ఎలాంటి వ్యాపార సంబంధాలు లేవు. కాకినాడ పోర్ట్ విషయంలో నాకు ఏ సంబంధం లేదు. కానీ నన్ను ఏ2గా చేర్చారు. విక్రాంత్ రెడ్డిని కేవీ రావు వద్దకు పంపింది నేనే అనేది నిజం కాదు. రాజకీయాల నుంచి తప్పుకుంటే నేను బలహీనుడ్ని అవుతాను. నాకు ఏ ప్రయోజనం ఉంటుందో మీరే చెప్పండి (మీడియాకు విజయసాయిరెడ్డి ప్రశ్న). ఓ పార్టీలో జనరల్ సెక్రటరీగా, అటు రాజ్యసభ సభ్యుడిగా న్యాయం చేయలేకపోతున్నాను. ఆ స్థానంలో మెరుగైన వ్యక్తి రావాలని భావించి వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేశా. ప్రస్తుతానికి రాజ్యసభ సభ్యత్వానికే రాజీనామా చేశా. వైసీపీ సభ్యుడిగా త్వరలో రాజీనామా చేస్తాను. నా రాజీనామా కూటమికే ప్రయోజనం చేకూరుస్తుంది. ఏ పదవులు ఆశించిగానీ, ప్రయోజనం కోసమో, కేసుల మాఫీ కోసమో రాజీనామా అనేది నిజం కాదు. ఓ మహిళ గురించి తనతో సంబంధం ఉందని దుష్ప్రచారం చేస్తే న్యాయపోరాటం చేశా. తప్పుడు వార్తలు ప్రచారం చేయొద్దు. బీజేపీలో ఎంపీ కావడం, గవర్నర్ పదవి ఆశించడం లాంటి ఉద్దేశంతో రాజీనామా చేయలేదు. విదేశాల్లో పర్యటించా, ఎన్నో విషయాలు నేర్చుకున్నా. విజయసాయిరెడ్డి విశాఖపట్నం దోచేశాడని ప్రచారం జరిగింది. మంచి పౌండ్, ప్రాస ఉందని బాగా ప్రచారం చేశారు. కూతురు, అల్లుడు వాళ్లకు బాగానే ఆస్తులున్నాయి. వారి వ్యాపారాలతో నాకు లింక్ పెడితే చేసేదేం లేదు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు మరోసారి చెబుతున్న. వైసీపీ 2019లో 151 సీట్లు నెగ్గింది, 2024లో 40 శాతం ఓటింగ్ సాధించింది. అత్యంత ప్రజాధరణ కలిగిన నేత జగన్. నాలాంటి వాళ్లు 1000 మంది పార్టీని వీడినా జగన్ కు ఎలాంటి నష్టం లేదని' విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.

# చీనాబ్ వంతెనపై పరుగులు పెట్టిన వందేభారత్ రైలు



విజయవంతమైన ట్రయల్‌రన్స్

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన అయిన చీనాబ్ బ్రిడ్జ్‌పై వందేభారత్ రైలు పరుగులు పెట్టింది. ఈ వంతెనపై శనివారం వందేభారత్ రైలు ఫస్ట్ ట్రయల్ రన్స్ నిర్వహించారు. ట్రయల్ రన్స్‌లో భాగంగా శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా స్టేషన్ నుంచి శ్రీనగర్ స్టేషన్ వరకూ వందే భారత్ రైలు పరుగులు పెట్టింది. కాగా, ఇప్పటికే సెమీ హైస్పీడ్ వందే భారత్ రైళ్లు దేశ వ్యాప్తంగా పలు మార్గాల్లో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తున్నది. దీంతో మరిన్ని మార్గాలకు ఈ రైళ్లను కేంద్ర విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును ఈ ఏడాది ప్రారంభించేందుకు కేంద్ర సిద్ధమైంది. మొత్తం 272 కిలోమీటర్ల మేర ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టును నిర్మించారు. ఈ లింక్ ప్రాజెక్ట్ దాదాపు పూర్తైంది. కత్రా, రిసియా మధ్య కొంత మేర పెండింగ్‌లో ఉంది. ఇది మరికొన్ని రోజుల్లోనే పూర్తి కానుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యాక రైళ్లు రియాసి జిల్లాలోని అంజి వంతెన, చీనాబ్ వంతెన ద్వారా ఉధంపూర్, జమ్ము, కాత్రా గుండా వెళతాయి. సంగల్దాన్, బనిహాల్ మీదుగా నేరుగా శ్రీనగర్, బారాముల్లా చేరుకుంటాయి. దీంతో రోడ్డు మార్గంతో పోలిస్తే ఆరు గంటలు ఆదా అవుతుంది. ప్రయాణం కూడా చాలా సులభతరం. ఇక కశ్మీర్ లోయ వరకూ సౌకర్యవంతంగా ప్రయాణాన్ని అందించేందుకు ఈ మార్గంలో నడిచే మొదటి రైలుగా వందేభారత్‌ను ఎంపిక చేశారు. ఇందులో భాగంగానే ఈ రైలుకు ప్రత్యేక ఫీచర్లు అనుసంధానించారు. కశ్మీర్ లోయలో అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు ఉంటాయి. దీంతో బయట విపరీతమైన మంచు కురుస్తున్నా లోపల ఉన్న ప్రయాణికులు వెచ్చదనాన్ని ఆస్వాదించేలా ఈ రైలును రైల్వే శాఖ ప్రత్యేకంగా రూపొందించింది. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా రైల్లోని నీరు గడ్డకట్టకుండా ఉండేందుకు అధునాతన వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢిల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్మూ, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉండనున్నట్లు సమాచారం.

# నిగ నీడలో దేశరాజధాని

(మొదటి పేజీ తరువాయి)

పాటు డ్రోన్లు, సీసీటీవీ నిఘా, సైబర్ స్పెషలిస్టులతో నగర పర్యవేక్షణ ఉంటుంది. వేడుకలను సజావుగా నిర్వహించేందుకు ఆరు లేయర్ల తనిఖీలు, ఫ్రిస్కింగ్‌లతో బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్ (ఎఫ్ఆర్ఎస్)తో సహా వేలాది సీసీటీవీ కెమెరాలు, ప్రాంతాలను పర్యవేక్షించడానికి మొబైల్ ఎఫ్ఆర్ఎస్-అనుకూల వాహనాలను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు అనుమానాస్పద వ్యక్తులను వెంటనే గుర్తించడం కోసం క్రిమినల్ డేటాబేస్‌కు లింక్ చేయబడతాయి. పోలీసు బృందాలు పలు ఏజెన్సీలతో మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తున్నాయి. అన్ని జిల్లాల డీసీపీలకు సమాచారమందించామనీ, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. "మేము ఇప్పటికే బహుళ లేయర్డ్ భద్రతా ఏర్పాట్లను చేశాం. మా వద్ద ఆరు పొరల తనిఖీ, ఫ్రిస్కింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. ఇది కాకుండా, మేము బహుళ లేయర్డ్ బారికేడింగ్ ఏర్పాటు చేశాం. న్యూఢిల్లీ జిల్లాలో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్‌తో సహా వేల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశాం" అని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. న్యూఢిల్లీ, ఉత్తర, మధ్య జిల్లాల్లో దాదాపు 4,000 రూఫ్‌టాప్ సెక్యూరిటీ పాయింట్లను గుర్తించారు. పరేడ్‌కు హాజరైనవారికి భద్రతా స్టిక్కర్‌లను అందిస్తారు. పరేడ్ మార్గం, పరిసర ప్రాంతాలలో ఎఫ్ఆర్ఎస్‌తో దాదాపు 500 అధిక రిజల్యూషన్ తో కూడిన ఏఐ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు జిల్లాల డీసీపీలు రూట్ సర్వేలు, తనిఖీలు, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచారు. శాంతిభద్రతల పరి రక్షణకు ప్రత్యేక మార్గాలు, డ్రోన్ పర్యవేక్షణ, సీసీటీవీ నిఘా ఉంటుం దన్నారు.

# వీసారెడ్డి రాజకీయం వీడుతున్నారంటే ఆలోచించాలి !

## విజయసాయి రెడ్డి రాజీనామాపై షర్మిల హాట్కామెంట్స్



**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి రాజకీయ సన్యాసంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాట్ కామెంట్స్ చేశారు. జగన్‌ను వీసారెడ్డి వంటి వారే వదిలి వేస్తున్నారంటే ఆలోచన చేయాలని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డికు ఏం చెప్పకుండా విజయసాయి రెడ్డి రాజీనామా చేయరని అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విజయసాయి రెడ్డిపై షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. తన కుటుంబం, తన పిల్లల మీద ఇష్టం వచ్చినట్లుగా విజయసాయిరెడ్డి మాట్లాడారని చెప్పారు. వైసీపీని ఆయన వీడారంటే చిన్న విషయం కాదన్నారు. ఒక్కొక్కరుగా జగన్‌ను వదిలి బయటకు వస్తున్నారని చెప్పారు. జగన్ నాయకుడిగా ఓడిపోయాడు.. విశ్వాసనీయతను కోల్పోయారని వైఎస్ షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకే జగన్ తన అనుకున్నవారంతా వైసీపీ నుంచి వెళ్లిపోతున్నారని అన్నారు. బీజేపీకి, మోదీకి జగన్ దత్త పుత్రుడు అని విమర్శించారు. ఇంతకాలం వీసారెడ్డిని బీజేపీ దగ్గర ఉంచే కేసుల విచారణ సాగకుండా జగన్ చేశారని ఆరోపించారు. ఇప్పుడు విశ్వాసనీయతను జగన్ కోల్పోయారని విమర్శలు చేశారు. విజయసాయి రెడ్డి గతంలో ఎన్నో అబద్దాలు చెప్పారన్నారు. ఇప్పుడైనా అన్ని నిజాలు ఆయన బయట పెట్టాలని చెప్పారు. మాజీ మంత్రి వివేకా కేసులో కూడా జగన్ చెప్పమన్న విధంగా అబద్దాలు చెప్పారన్నారు. వీసా రెడ్డి అన్నీ నిజాలు చెబితే.. ప్రజలు ఇప్పుడైనా హర్షిస్తారని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ అంటూ ఎన్నికల్లో చంద్రబాబు, కూటమి నేతలు ప్రచారం ఊదరగొట్టారన్నారు. మీ హామీలపై మీకే నమ్మకం లేకపోతే ఎలా అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అన్నదాత సుఖీభవ అన్నారని... కానీ రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. తల్లికి వందనం పేరుతో ఒక్కో బిడ్డకు రూ.15 వేలు అన్నారని.. కానీ రాష్ట్రంలో ఒక్క బిడ్డకైనా మీరు డబ్బులు ఇచ్చారా అని వైఎస్ షర్మిల నిలదీశారు. తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ పిల్లల ఫీజులు కట్టారని చెప్పారు. మహాశక్తి అన్నారు.. మహిళల బాధ్యత తమది అన్నారని.. కానీ నెలకు రూ.1500 కూడా ఎందుకు ఇవ్వట్లేదని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 ఆదివారం 26-1-2025

# “పేదల దరి చేరని ప్రభుత్వ వైద్యం..! కథనానికి స్పందించిన అధికారులు”

- పాలకీడు ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ
- డాక్టర్, సిబ్బందిని నియమిస్తున్నట్లు వెల్లడి లి.... విధుల్లో చేరిన స్టాఫ్ నర్స్
- సౌకర్యాల దిశగా ముందడుగు
- అతి త్వరలో పూర్తి స్థాయి వైద్యం అందుబాటులోకి...
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు
- మండలంలో ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవాలని పలుసార్లు క్రైమ్ మిర్రర్ కథనాలు
- క్రైమ్ మిర్రర్ కు కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు


క్రైమ్ మిర్రర్
పేదల దరి చేరని ప్రభుత్వ వైద్యం...!
21 Jan 2025 / Page 8
epaper.crimemirror.com

“క్రైమ్ మిర్రర్ కథనానికి స్పందన”




**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగా మారిందని పూర్తి స్థాయి వైద్యం అందాలనే అంశంపై ‘క్రైమ్ మిర్రర్ ’ దిన పత్రికలో వచ్చిన “పేదల దరి చేరని ప్రభుత్వ వైద్యం” అనే శీర్షికన వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు.శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం స్పందించారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రి భవనాన్ని, పరిసరాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసి ఉప కేంద్రం రికార్డులను తనిఖీ చేసి పూర్తి స్థాయి కేంద్రానికి కావాల్సిన వసతులు సిబ్బంది తగు పరిస్థితులపై అరా తీసి త్వరలోనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్యుడి, సిబ్బంది కేటాయిస్తామని తెలిపారు. ఈ విషయం పై ఇంచార్జి వైద్యాధికారి నాగిని మాట్లాడుతూ అతి త్వరలోనే ఉపకేంద్రం పూర్తి స్థాయి ఆరోగ్య కేంద్రంగా మారుతుందని అన్ని సౌకర్యాలు సమాకూర్చిన వెంటనే పూర్తి స్థాయి వైద్యుడుని కేటాయిస్తామని డిఎంహెచ్ఓ తెలిపారని అన్నారు. ప్రస్తుతం స్టాఫ్ నర్స్ ని కేటాయించారని శనివారం క్రైమ్ మిర్రర్ కి తెలిపారు. ప్రజల పక్షాన అనునిత్యం ప్రజా సమస్యలు వెలికి తీస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారం దిశగా కథనాలు ప్రచురిస్తున్న క్రైమ్ మిర్రర్ కు మండలం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.


పేదలకు అందని ద్రాక్షలా ప్రభుత్వ వైద్యం!!
- ఉత్సవ విగ్రహాల్లా ఆరోగ్య ఉప కేంద్రాలు....
- మండల ప్రజలకు సర్కార్ వైద్యం కలగానే మిగలనుందా....?
- సంవత్సరాలు గడుస్తున్నా ప్రజల ఆరోగ్యంపై పట్టింపేది.....?
- 30 వేల జనాభా ఉన్న మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కరువు
- జలుబు దగ్గు చిన్న చితకా జబ్బులకు
- సైతం ప్రైవేట్ దవాఖానాలను ఆశ్రయిస్తున్న ప్రజలు....
- వాక్సినేషన్ డ్యూటీలో ఏ ఎన్ ఎం లు...
- మూతబడి దర్శనమిస్తున్న ఉపకేంద్రాలు.....
- మండల కేంద్రంలో పూర్తి స్థాయి
- ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని నియమించాలని ప్రజల వేడుకోలు...
- ప్రైవేట్ వైద్యం చేయించుకోలేక అప్పులపాలవుతున్నాం సారో....
- ఉచిత వైద్యం అందించండి.... గిరిజన ప్రజలు


2లో
క్రైమ్ మిర్రర్ 04 Jan 2022 / Page 1 https://epaper.crimemirror.com/clip/7906



## ఓటర్ దినోత్సవ ర్యాలీ

చండూరు...జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తహసిల్దార్ దశరథ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. చండూరు తహసిల్దార్ కార్యాలయం నుంచి మున్సిపాలిటీలోని పలు వీధుల గుండా విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దశరథ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల డి.టి ఇజాక్, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది డిగ్రీ కళాశాల, హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో అప్పన్న హస్తం



**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్)** ఆపద వస్తే ఆదుకునేందు మేమున్నామంటూ హెల్పింగ్ హ్యాండ్స్ తో ఆర్థిక సహాయంతో పేదరాలి ప్రాణం కాపాడారు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ ఎల్బీనగర్ లోని రాక్ టౌన్ కాలనీలో గల ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ లో పదేళ్లుగా స్వీపర్ గా పనిచేస్తున్న లక్ష్మమ్మ అనారోగ్యంతో ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా శస్త్రచికిత్స చేయాలని అందుకు 3లక్షల రూపాయల ఖర్చు అవుతుందని ఆసుపత్రి వైద్యులు చెప్పడంతో పేదరికంలో ఉన్న లక్ష్మమ్మ పరిస్థితి అదే అపార్ట్మెంట్ లో ఉంటున్న సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య లక్ష్మమ్మ పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి వంతు సహాయంగా ఐదు వేలతో పాటు అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లగ లక్ష్మమ్మకు అపార్ట్మెంట్ లో ఉంటున్న 50 కుటుంబాలు స్పందించి లక్షా 32 వేలు, ఎల్బీనగర్ కి చెందిన ప్రముఖ సోషల్ వర్కర్స్ దోసపాటి రాము, యశస్విని తమవంతు సహాయంగా లక్ష రూపాయలు, ఆసుపత్రి యాజమాన్యం లక్ష్మమ్మ ఆపరేషన్ కు అయిన ఖర్చులో కొంత తగ్గించి శస్త్రచికిత్స అందించడం జరిగింది.

## “ప్రాణం విలువ తెలుసుకో.. పోతే మళ్లీ రాదు”

**సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్, భద్రాచలం.**



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 25 (క్రైమ్ మిర్రర్ ):** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా భద్రాచలం ఆర్టీఏ యూనిట్ కార్యాలయం ఆవరణలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్ స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తుదారులకు మరియు వివిధ వాహనాల డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, అజాగ్రత్త, నిర్లక్ష్యం, అతివేగం వంటి కారణాలతో వాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒకరి నిర్లక్ష్యంతోనే చాలా మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ “ప్రాణం విలువ తెలుసుకో.. పోతే మళ్లీ రాదు” అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా నియమాలు పాటిస్తూ, కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, భద్రంగా ప్రయాణం చేయాలి అని డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు.

ద్విచక్ర వాహనం మీద ప్రయాణం చేయువారు హెల్మెట్, కార్లు ప్రయాణం చేయువారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రవి, డ్రైవర్లు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి.**

**ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి**

**ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలి**

నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్.




**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 25 (క్రైమ్ మిర్రర్):** జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ,గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ %ఉ% నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. నూతనంగా 45 వేల 332 రేషన్ కార్డు దరఖాస్తులు, 38 వేల 369 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, 1121 రైతు భరోసా దరఖాస్తులు, 15672 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తులు మొత్తం 1,00,494 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. 4 నూతన పథకాల లాంచింగ్ కు ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి , వ్యవసాయ శాఖ అధికారి బాబురావు,మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.